ప్రజాశక్తి
ఆదివారం 7 సెప్టెంబర్ 2025 8 పేజీలు
ప్రకాశం బాపట్ల







నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా
ఉద్యమించాలి


- వామపక్షాల పిలుపు
- ట్రంప్ టారీఫ్‌ల పట్ల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

టారీఫ్‌ల పేరుతో ఆర్థిక విధ్వంసం సృష్టిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఉద్యమించాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం అమెరికా అధ్యక్షుడు ప్రపంచ దేశాలపై విధించిన 50 శాతం, టారిఫ్ సుంకాల ప్రక్రియను వ్యతిరేకిస్తూ సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో సాగర్ హోటల్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం ఒంగోలు నగర అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకురాలు పద్మ, సిపిఐ నాయకులు కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడారు. అప్పుల కుప్పగా మారిన అమెరికా ఆర్థిక వ్యవస్థను కాపాడుకునేందుకు ప్రపంచ దేశాలపై టారీఫ్ సుంకాల పేరుతో వాణిజ్య యుద్దానికి తెగబడుతుందని దుయ్యబట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ అమెరికా టారీఫ్ సుంకం విధించడం వల్ల భారతదేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. ఆక్వా రంగంతో పాటు ఇతర ఆహార ఉత్పత్తులు, వస్త్రాలు ఎగు మతులు నిలిచిపోయి రైతులు, పారిశ్రామిక వేత్తలు తీవ్ర సంక్షోభంలో పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు మాట్లాడుతూ ఆర్థిక విధానాల ▶ 2లో

ఖరీఫ్ అంతా ఖాళీ..



- సకాలంలో వర్షాల్లేకనే సాగుకు ఆటంకం
- వ్యవసాయశాఖ గణాంకాల్లో 44.98 శాతం సాగు
- రూ.2 వేల కోట్లకు పైగానే రైతులకు ఉత్పత్తి రూపేణా నష్టం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వర్షాలు కురిశాయి. మొదట్లో స్వల్పంగా సాగు చేశారు. తర్వాత రెండు నెలలు సరిగా వర్షాల్లేవు. వర్షాభావం వెంటాడింది. పెరుగుదల దశలో ఉన్నవన్నీ ఎండిపోయాయి. ఇపుడు వ్యవసాయశాఖ గణాంకాల్లో ఖరీఫ్ సాగు 44.98 శాతం విస్తీర్ణంలో వివిధ పంటలు సాగు చేసినట్లు ఉంది. అయితే అన్నీ ఎండిపోయాయి. రైతులకు ఖరీఫ్ నుంచి ఏమీ దక్కలేదు. ఉత్పత్తి రూపేణా రైతులకు సుమారు రూ.2 వేల కోట్లకు పైగానే నష్టం జరిగినట్లు అంచనా. నాగులుప్పలపాడు మండలంలోనే వెయ్యి ఎకరాల్లో నువ్వులు సాగు చేశారు. కొంత ఎత్తు పెరిగింది. వర్షాల్లేక ఎండిపోయింది. నువ్వును దున్నేశారు.

ఇలా అన్ని చోట్లా సాగు చేసిన పైర్లు కొంత పెరిగాక ఎండిపోయాయి. వాటిని దున్నేశారు. ఇప్పుడు రబీ సీజన్ వచ్చేసింది. ఖరీఫ్‌లో సాగుచేసిన పంటల ద్వారా వచ్చే ఆదాయం రబీకి పెట్టుబడిగా ఉపయోగపడేది. ఇప్పుడు అది చేజారింది. రైతులు తీవ్రంగా నష్ట పోయారు. మరో వైపు పొగాకు అమ్ముకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. శనగలు పూర్తిగా అమ్ముడుపోలేదు. మార్కెట్‌లో ఇలా అవస్థలు ఒకవైపు పడుతున్నారు. మరో వైపు ప్రకృతి వైపరీత్యాల సాగుపై ప్రభావం చూపుతున్నాయి. పశ్చిమ ప్రాంతమంతా వర్షాలపైనే ఆధారపడి సాగు జరుగుతుంది. కాలువల నుంచి నీళ్లు కూడా లేవు. ఖరీఫ్ నష్టం భారీగానే ఉంది. రైతులు కోలుకునే పరిస్థితి లేదు. సాగర్ ఆయకట్టులో నీళ్లు వస్తున్నందున కనీసం రబీలో మాగాణితో పాటు ఆరుతడి పంటలకు అవకాశం ఉంది. పశ్చిమ ప్రాంతంలో ఎటువంటి నీటి సౌకర్యం లేదు. బోర్లు, బావుల కిందనే సాగు కావాలి. వర్షాలు సరిగా లేనందున చెరువులు నిండలేదు. బోర్లలోనూ నీళ్లు లేవు. సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఇక ఖరీఫ్‌లో 1,29,102 హెక్టార్లలో సాధారణ విస్తీర్ణం ఉండగా 58 వేలా 72 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేసినట్లు వ్యవసాయశాఖ చెబు తోంది. అయితే ఈ పంటలన్నీ చేతికి అందేలా లేవు. చాలా చోట్ల దున్నే శారు. ఇందులో కంది 28,460 హెక్టార్లలో సాగయింది. పత్తి 12,388 ఎక రాల్లో సాగయింది. ఇవే ఎక్కువగా సాగ యినట్లు నివేదికల్లో ఉన్నాయి. మిగతావన్నీ స్వల్పంగా సాగయినా చేతికి అందడం కష్టం. ఖరీఫ్‌లో పంటల ఉత్పత్తికి భారీగా గండి పడింది. కొన్ని చోట్ల నువ్వు పంటకు సంబం ధించి.. గింజ కూడా చేతికి రాలేదంటున్నారు. రబీ సీజన్ వచ్చినందున రైతులు ఇప్పుడు ఆయా పంటలపై దృష్టి సారించారు. ఇక వ్యవసాయ శాఖ నివేదికలను చూస్తే 44 శాతం విస్తీర్ణంలోనే సాగయ్యాయి. ప్రభుత్వం ఈ విపత్తును ఎలా పరిగణలోకి తీసుకుం టుందో చూడాలి. కరువు కింద గుర్తించి రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఎందుకంటే 50 శాతం సాగు కూడా కాలేదు. అందులో అంతా దాదాపుగా ఎండిపోయింది. పంట చేతికి వచ్చే పరిస్థితి లేనందున కరువు కింద గుర్తించడానికి అవకాశం ఉంది.

పేద పిల్లలు.. మొదటితరం విద్యార్థులు

- లాలించి, బుజ్జగించి, చదువు చెప్పాలి
- 'ప్రజాశక్తి' నిర్వహించిన గురుపూజోత్సవంలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు



గురుపూజోత్సవ సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-పంగులూరు

ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులంతా మొదటి తరం విద్యార్థులేనని, వాళ్లను కోపగించుకోకుండా లాలించి.. బుజ్జగించి.. వాళ్లని అక్కున చేర్చుకొని చదువు చెప్పాలని, ఆ పిల్లలను ప్రోత్సహించి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులుగా మనపై ఉందని శాసనమండలి మాజీ సభ్యులు కెఎస్.లక్ష్మణరావు అన్నారు. ప్రజాశక్తి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజున ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న దంతా బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ విద్యార్థులు అని, తల్లిదండ్రులు కూలి పనులకి వెళ్లి వీళ్లను చదివిస్తున్నారని, వీళ్లంతా ఆయా కుటుంబాల్లో మొదటి తరం విద్యార్థులని అన్నారు. ఈ విద్యార్థులను ప్రోత్సహించటం ద్వారా వారిని, వాళ్ళ జీవితాలను బాగుచేసిన వాళ్లమవుతామని అన్నారు. చదువు మానవ జీవితంలో ప్రధానమైందని, చదువు లేకపోతే ఈ సమాజంలో దేనికీ పనికిరామని అన్నారు. తాను చదువుకోవడం వల్ల ఉద్యోగం చేశానని, తరువాత ఎమ్మెల్సీగా పనిచేశానని లక్ష్మణరావు చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో పేద ప్రజలంతా తమ పిల్లలను చదివించుకోవాలని భావించటం విద్యారంగంలో వచ్చిన సానుకూలమైన మార్పు అని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదివించుకుంటున్నారని, విజ్ఞానవంతులను చేస్తున్నారని అన్నారు. ఈ మార్పు అణిచివేతకు గురైన అన్ని కులాల్లో వచ్చిందని, సమాజంలో వచ్చిన ఈ మార్పు అనేక మంచి ఫలితాలు తీసుకొచ్చే అవకాశం ఉందని చెప్పారు. అయితే విద్యారంగంలో ప్రైవేటీకరణ జరగటం ప్రపంచంలో ఏ దేశంలో ఈ పరిస్థితి లేదని, అమెరికాలో కూడా ప్రభుత్వ ఆధీనంలో పాఠశాలలు ఎక్కువగా పని చేస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 66 లక్షల మంది విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్నారని, ఇందులో 34 లక్షల మంది విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలో ఉండగా, 32 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో 1,80,000 మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, అదే స్థాయిలో ప్రైవేట్ ▶ 3లో



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

పోలీసు వాహనం ఢీకొని..
భార్యాభర్తలు దుర్మరణం

- ముగ్గురు యువకులకు గాయాలు



లక్ష్మీ తిరుపతమ్మ (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల

మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ నడుపుతున్న పోలీసు వాహనం అదుపుతప్పింది. ముందుగా ఓ బైక్‌ను ఢీకొనగా బైక్‌పై ఉన్న ముగ్గురు యువకులకూ గాయాలయ్యాయి. అంతటితో ఆగక పోలీసు వాహనం దంపతులు ప్రయాణిస్తున్న బైక్‌పైకి దూసుకెళ్లింది. వారిని వంద మీటర్ల వరకు ఈడ్చుకొని వెళ్లడంతో భార్యాభర్తలిద్దరూ మృతిచెందారు. ఈ దారుణ ఘటన బాపట్ల- పొన్నూరు మార్గమధ్యంలో పట్టణ పరిధిలో మూర్తి రక్షణ నగర్ వద్ద శనివారం రాత్రి చోటుచేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్లకు చెందిన తనుష్‌సాయి, లిఖిత్ బాబు, సందీప్ ద్విచక్ర వాహనంపై బాపట్ల నుండి పొన్నూరు వెళుతున్నారు. బాపట్ల నుండి మరమ్మతులకు గుంటూరు వెళుతున్న బాపట్ల ఏఆర్‌కు చెందిన ఐషర్ వ్యాన్ ముగ్గురు యువకులు వెళుతున్న బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో వారు రోడ్డు పక్కన పడిపోయి.. గాయాలపాలయ్యారు. ఐషర్ వ్యాన్ అదే వేగంతో ముందుకు వెళ్లి.. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పొన్నూరు మండలం నిడుబ్రోలు శ్రీనగర్‌కు చెందిన దంపతులు ఖగ్గా లక్ష్మీ తిరుపతమ్మ(33), కన్నాటి మురళి(35)ను బలంగా ఢీ కొట్టింది. దాదాపు 100 మీటర్లకు పైగా వారిని ఈడ్చుకుంటూ వెళ్లింది. ఈ ప్రమాదంలో దంపతులు ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ఐషర్ వ్యాన్‌ను పోలీసు శాఖలో డ్రైవర్‌గా పనిచేస్తున్న మనోజ్ మద్యం మత్తులో నడుపుతున్నాడు. పట్టణ పోలీసులు వ్యాన్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఘటనపై పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. డ్రైవర్‌ను ఏం జరిగిందని పోలీసులు విచారిస్తున్న సమయంలో తనకేం జరిగిందో తెలియదని నేను ఎక్కడున్నానో కూడా తెలియడం లేదని వింత వింతగా సమాధానం చెప్పడంతో పోలీసు అధికారులే ఆశ్చర్యానికి గురవుతున్నారు. గాయాలపాలైన ముగ్గురు యువకులు బాపట్ల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

(మొదటిపేజీ తరువాయి)

వల్ల దేశంలో అనేక పరిశ్రమలు మూతపడిన దశలో ట్రంప్ టారీఫ్ ఆంక్షల కారణంగా ఆక్వా రంగంలో ఒక కంటైనర్ రొయ్యలు ఎగుమతిపై రూ 1.20 కోట్లు ఉన్న సుంకం రూ.1.80 కోట్లకు పెంచడంతో ఎగుమతులు నిలిచిపోయాయన్నారు. దేశ అంతరంగిక వ్యవహారాల్లో ట్రంప్ మితిమీరిన జోక్యం వల్ల భారతదేశ సార్వభౌమాధికారానికి భంగం కలుగుతుందని, ట్రంప్‌కు తొత్తుగా వ్యవహరిస్తున్న మోడీ చర్యలను తప్పుపట్టారు. కాగా ఎన్నికల హామీ మేరకు ఆక్వా రైతులకు ఉచిత విద్యుత్ అందించాలని, ఇన్‌పుట్ సబ్సిడీ అందజేయాలని డిమాండ్ చేశారు. అమెరికా అనుసరిస్తున్న సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా బహుళ ప్రపంచం ఏర్పడుతుందన్నారు.

సిపిఎంఎల్ నాయకురాలు ఎస్. లలితకుమారి మాట్లాడుతూ ట్రంప్ టారీఫ్ కారణంగా వ్యవసాయ రంగం సామ్రాజ్య వాదులహస్తగతమయ్యే ప్రమాదం ఉందన్నారు.

సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సిహెచ్ సాగర్ మాట్లాడుతూ ప్రపంచ పోలీస్‌గా మిలటరీ వ్యవస్థతో యుద్ధోన్మాదాన్ని సృష్టించిన ట్రంప్ టారీఫ్‌ల పేరుతో వాణిజ్య యుద్ధానికి తెరలేపాడని దుయ్యబట్టారు. అమెరికాను అప్పుల కుప్పగా మారిందని, దాని నుంచి బయట పడేందుకు సైనిక, వాణిజ్య, విద్యా, వైద్య ఒప్పందాల పేరుతో ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారని దునుమాడారు. .

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవీ.కొండారెడ్డి మాట్లాడుతూ ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యవస్థను రూపొందించుకునేలా ప్రభుత్వంపై రాష్ట్రాలు ఒత్తిడి పెంచాలన్నారు.

కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బా రావు, బంకా సుబ్బారావు, వి బాలకోటయ్య, కె.రమాదేవి, నాయకులు కెఎఫ్.బాబు, సిహెచ్. వినోద్, జి.ఆదిలక్ష్మి, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరామ్‌శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జగజ్జీవన్ రామ్ విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి -చీమకుర్తి

భాతర దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్.విజయకుమార్ తెలిపారు. మండల పరిధిలోని పులికొండ క్రిస్టియన్ పాలెంలో దాత రావి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. అనంతరం మైలవరం గ్రామంలో టిడిపి జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో మద్దిపాడు ఎఎంసి చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాదు, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు గొట్టిపాటి రాఘవరావు, ఇస్తర్ల ఏడుకొండలు, ఎస్‌సిసెల్ సెక్రెటరీ ఎ. ఏసోబు, టిడిపి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కూనం నేని లోకేష్, ముదివర్తి రాధాకష్ణ మూర్తి, నాయకులు రావిపాటి రాంబాబు, గొల్లపూడి సుబ్బారావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి మన్నం శేషయ్య, బెల్లం కోటేశ్వరరావు, అబ్రహం, బెల్లం నరసింహారావు, గోరంట్ల వెంకటరావు, ఆదిబాబు, అహరోన్, లింగయ్య, కర్ణ ప్రసాదు, అంకయ్య, సంగీతరావు. క్రిస్టియన్ పాలెం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి -చీమకుర్తి



శిక్షణా తరగతులను ప్రారంభిస్తున్న ఉబ్బా కోటేశ్వరరావు

ప్రజా నాట్యమండలి శిక్షణా తరగతులు స్థానిక దాచురి రామిరెడ్డి భవనంలో శనివారం ప్రారంభ మయ్యాయి. ప్రజానాట్యమండలి జిల్లా సీనియర్ నాయకులు ఈ శిక్షణా తరగతులను ప్రారం భించారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పుత్తూరి సురేష్ మాట్లాడుతూ కళ ప్రజల కోసం, కళ ప్రగతి కోసం అనే నినాదంతో గరికపాటి రాజారావు లాంటి మహానీయుల స్ఫూర్తితో ప్రజానాట్యమండలి నిత్యం ప్రజలలో మమేకమవుతుందని పేర్కొన్నారు. ప్రజలను చైతన్య పరుస్తూ, ప్రజలలో దేశభక్తి, అభ్యుదయ, మతసామరస్య భావాలు పెంపొందేలా గీతాలు, డప్పు వాయిద్యాలతో చైతన్య పరుస్తుందని పేర్కొన్నారు. అంతరించిపోతున్న జానపద కలలు, నత్య రూపాలను కాపాడుకునేలా ప్రజానాట్య మండలి ఈనెల 6,7,8 తేదీల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు ఉబ్బా కోటేశ్వరరావు, పలువురు కళాకారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 185/2025

తిరివీధి లోకేష్ .. వాది

యెదరి

తిరివీధి మారుతి ప్రసాద్

మరియు 5గురు .. ప్రతివాదులు

To

5వ ప్రతివాది చిరునామా

పెసల గీతా కుమారి భర్త జనార్ధనరావు

హౌస్ నెం 2-64ఎ, ఏపిజిబ్యాంకు ఎదురుగా,

తర్లుపాడు గ్రామం మరియు మండలం,

ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 10-09-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుకతేదీ:10-09-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 10-09-2025

ఇట్లు

కాకునూరి హిమశేఖర్ రెడ్డి,

కాకునూరి వెంకట విక్రమాదిత్య రెడ్డి,

వాది పరం న్యాయవాదులు,

గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ

మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 104/2021

బుడిగపోగు చిన్న కృపయ్య .... వాది

వర్సెస్

కేశనపల్లి పోలయ్య ...... ప్రతివాది

టు,

కేశనపల్లి పోలయ్య,

తండ్రి: బక్కయ్య,

గంగవరం గ్రామం,

పుల్లలచెరువు మండలం, ప్రకాశం జిల్లా.

ఈ నెంబరు వాది, పై నెంబరు దావా ప్లయింట్ పరిహారం రాబట్టు నిమిత్తం నీ పైన దావా దాఖలు చేసినందున నీకు ఎన్ని పర్యాయములు దావా సమనులు జారీ చేసిననూ ముట్టని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీ చేసినారు. కావున నీవు స్వయంగా కానీ, వకీలు ద్వారా గానీ పైకోర్టులో తేదీ:09-09-2025 ఉదయం 10:30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి దావా తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 09-09-2025

పురాణం సుబ్రహ్మణ్యం,

అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ

మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 136/2022

మోదాల రవికుమార్ ...... వాది

వర్సెస్

ఆకుల కాశి ..... ప్రతివాది

టు,

ఆకుల కాశి, తండ్రి: వెంకటేశ్వర్లు

నివాసం: డోర్ నెం: 3-106, ఆకుల వారి వీధి,

మార్కాపురం.

పై నెంబరు వాది, దావా ప్లయింట్ పరిహారం రాబట్టు నిమిత్తం నీ పైన దావా దాఖలు చేసినందున నీకు ఎన్ని పర్యాయములు దావా సమనులు జారీ చేసిననూ ముట్టని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీ చేసినారు. కావున నీవు స్వయంగా కానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టులో తేదీ: 22-09-2025 ఉదయం 10:30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి దావా తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 22-09-2025

తడికమళ్ల శివప్రసాద్,

అడ్వకేట్, మార్కాపురం.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్, థారావారితోట, శ్రీలక్ష్మి క్లీనిక్, డోరు నెం.37-1-42 రు కాపురస్తుడైన ఉప్పుచర్ల వెంకటేశ్వర్లు గారి కుమారుడు ఉప్పుచర్ల రాము, వయస్సు 48 సం.లు, నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా తాలూకు యర్రగొండపాలెం స.రి.ఆఫీసులో రిజిష్టరు కాబడిన డాక్యుమెంటు నెం.6531/2020 రుగా గల ఒరిజినల్ దస్తావేజు నేను ఒంగోలులోని మా ఇంటి వద్ద నుండి మంగమూరు రోడ్డులోని జెరాక్స్ సెంటర్లో జెరాక్స్ తీసుకొని బ్యాంకుకు వెళు తున్న క్రమంలో మార్గం మధ్యలో దస్తావేజు నెం.6531/2020రుగల ఆస్థి యొక్క ఒరిజినల్ దస్తావేజు పోయినది. నేను సదరు డాక్యుమెంట్ గురించి వెతికినను కనిపించలేదు. సదరు డాక్యు మెంటు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకుతెలియపరచవలసినదిగా కోరటమైనది.

ఒంగోలు,

తేది 06-09-2025

ఇట్లు

కొత్తపల్లి సురేష్

అడ్వకేట్

జిల్లా కోర్టు ఎదురు, గ్రౌండ్ ఫ్లోర్ గోల్డెన్ టవర్స్, ఒంగోలు. ప్రకాశం జిల్లా,

సెల్ : 9553226282



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

పొగ నారుమడుల పెంపకంపై అవగాహన

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పొగాకు బోర్డు ఆవరణలో వాణిజ్య సరళిలో పొగాకు నారుమడుల పెంపకం - నియంత్రణ పై రైతులకు శనివారం అవగాహన సదస్సు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు బోర్డు చట్టం 1975 లోని సెక్షన్ 10-ఎ(1) ప్రకారం వాణిజ్య సరళిలో ఎఫ్‌సివి పొగాకు నారుమడులు సాగు చేయు రైతులు తప్పనిసరిగా తమ పరిధిలోని పొగాకు బోర్డు కార్యాలయం నుంచి రిజిస్ట్రేషన్ పొందాలన్నారు. గరిష్టంగా ప్రతి రైతు 2.00 హెక్టార్ల విస్తీర్ణం వరకూ రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చునని తెలిపారు. పొగాకు బోర్డు చట్టం ప్రకారం నారును రిజిస్ట్రేషన్ కలిగిన రైతులకే విక్రయించాలన్నారు. రిజిస్ట్రేషన్ లేని రైతులకువిక్రయించకూడదన్నారు. రిజిస్ట్రేషన్ లేని నర్సరీల నుంచి నారు కొనుగోలు చేసి, పొగాకు సాగు చేస్తే వారి రిజిస్ట్రేషన్ రద్దు చేస్తారని హెచ్చరించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు, సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్రఅధికారి ఉపేంద్ర, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

IA No : 1083/23

IN

OS No : 631/2011

Between

కాటా రాధాకృష్ణమూర్తి ...వాది /పిటిషనర్

వర్సెస్

కోలా శ్రీనివాసరావు మరియు ఇతరులు

.... ప్రతివాదులు /రెస్పాండెంట్స్

To

R6) దొంతుల శాంతకుమారి

W/o లేటు రాఘవరావు @ జాల రాఘవరావు,

హిందూ, వయస్సు 51 సం.

R/o లంబాడి వీధి ,మంగలిపాలెం, ఒంగోలు.

R7) దొంతుల వెంకుబాబు

S/o లేటు రాఘవరావు @ జాల రాఘవరావు

హిందూ, వయస్సు 31 సం.

R/o లంబాడి విధి, మంగళపాలెం, ఒంగోలు.

R8) నక్క శైలజ, W/o నక్క కృష్ణ,

వయసు 27 సం., R/o కుంచాలవారిపాలెం,

ఎండ్లూరు, సంతనూతలపాడు మండలం

ప్రకాశం జిల్లా

పైతెలిపిన రెస్పాండెంట్స్‌కు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకోనందు న కోర్టు వారు మీనోటీసు నిమిత్తం తేది15-09-2025కు వాయిదా వేసి యున్నారు కావున మీరు ఆ రోజున ఉదయం 10.30 నిమిషాలకు మీరు స్వయం గా గాని లేదా వకీలు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెయను లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 15-09-2025

ఇట్లు

కరవది రాఘవరావు

అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

IA No : 1084/23

IN

OS No : 631/2011

Between

కాటా రాధాకృష్ణమూర్తి ...వాది /పిటిషనర్

వర్సెస్

కోలా శ్రీనివాసరావు మరియు ఇతరులు

.... ప్రతివాదులు /రెస్పాండెంట్స్

To

R6) దొంతుల శాంతకుమారి

W/o లేటు రాఘవరావు @ జాల రాఘవరావు,

హిందూ, వయస్సు 51 సం.

R/o లంబాడి వీధి ,మంగలిపాలెం, ఒంగోలు.

R7) దొంతుల వెంకుబాబు

S/o లేటు రాఘవరావు @ జాల రాఘవరావు

హిందూ, వయస్సు 31 సం.

R/o లంబాడి విధి, మంగళపాలెం, ఒంగోలు.

R8) నక్క శైలజ, W/o నక్క కృష్ణ,

వయసు 27 సం., R/o కుంచాలవారిపాలెం,

ఎండ్లూరు, సంతనూతలపాడు మండలం

ప్రకాశం జిల్లా

పైతెలిపిన రెస్పాండెంట్స్‌కు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకోనందు న కోర్టు వారు మీనోటీసు నిమిత్తం తేది15-09-2025కు వాయిదా వేసి యున్నారు కావున మీరు ఆ రోజున ఉదయం 10.30 నిమిషాలకు మీరు స్వయం గా గాని లేదా వకీలు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెయను లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 15-09-2025

ఇట్లు

కరవది రాఘవరావు

అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

IA No : 1085/23

IN

OS No : 631/2011

Between

కాటా రాధాకృష్ణమూర్తి ...వాది /పిటిషనర్

వర్సెస్

కోలా శ్రీనివాసరావు మరియు ఇతరులు

.... ప్రతివాదులు /రెస్పాండెంట్స్

To

R6) దొంతుల శాంతకుమారి

W/o లేటు రాఘవరావు @ జాల రాఘవరావు,

హిందూ, వయస్సు 51 సం.

R/o లంబాడి వీధి ,మంగలిపాలెం, ఒంగోలు.

R7) దొంతుల వెంకుబాబు

S/o లేటు రాఘవరావు @ జాల రాఘవరావు

హిందూ, వయస్సు 31 సం.

R/o లంబాడి విధి, మంగళపాలెం, ఒంగోలు.

R8) నక్క శైలజ, W/o నక్క కృష్ణ,

వయసు 27 సం., R/o కుంచాలవారిపాలెం,

ఎండ్లూరు, సంతనూతలపాడు మండలం

ప్రకాశం జిల్లా

పైతెలిపిన రెస్పాండెంట్స్‌కు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకోనందు న కోర్టు వారు మీనోటీసు నిమిత్తం తేది15-09-2025కు వాయిదా వేసి యున్నారు కావున మీరు ఆ రోజున ఉదయం 10.30 నిమిషాలకు మీరు స్వయం గా గాని లేదా వకీలు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెయను లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 15-09-2025

ఇట్లు

కరవది రాఘవరావు

అడ్వకేట్, ఒంగోలు



బాపట్లలో నిలిచిన రైలు

శబరి ఎక్స్‌ప్రెస్‌లో సాంకేతిక లోపం

బాపట్లలో గంటపాటు నిలిచిన రైలు

ప్రజాశక్తి-బాపట్ల

హైదరాబాదు నుంచి తిరువనంతపురం వెళుతున్న శబరి ఎక్స్‌ప్రెస్ ఇంజన్లో సాంకేతిక సమస్య తలెత్తడంతో శనివారం సాయంత్రం బాపట్ల రైల్వే స్టేషన్‌కు చేరుకున్న రైలును గంట పాటు నిలిపివేశారు. రైల్వే అధికారులు వెంటనే స్పందించి మరో రైలు ఇంజన్ అమర్చి శబరిని బాపట్ల నుంచి పంపించారు. స్టేషన్లో గంటకు పైగా నిలిచిపోవడంతో ప్రయాణికులు కొంతమేర అసౌకర్యానికి గురయ్యారు.

నిమజ్జనంలో విషాదం

సముద్రంలో మునుగుతూ ఇద్దరు మృతి - కొత్తపట్నం మండలం మోటుమాలలో ఘటన

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలం మోటుమాలలో విషాదం నెలకొంది. నిమజ్జనం సందర్భంగా సముద్రంలో మునుగుతూ మోటుమాలకు చెందిన ఇద్దరు యువకులు పురిని నాగరాజు (50), పురిని పాలచందర్రావు (45) అలల తాకిడికి సముద్రంలో కొట్టుకుపోయి మృతి చెందారు. ఇద్దరు యువకుల మృతితో మోటుమాల గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది. ప్రతి సంవత్సరం మోటుమాల గ్రామంలోని వినాయక నిమజ్జనాలు అన్నీ ఒకేరోజు గుండుమాల సముద్ర తీరంలో జరుపుకుంటారు. ఈ సంవత్సరం కూడా శనివారం నిమజ్జనాలు మధ్యాహ్నం ఒంటిగంటకు ముగించుకొని అందరూ ఇళ్లకు చేరగా కొందరు యువకులు మాత్రం సముద్రంలో మునుగుతూ అక్కడే ఉన్నారు. పురిని నాగరాజు సముద్రంలోకి కొట్టుకుపోవడంతో బాలచందర్రావు తనని కాపాడే ప్రయత్నంలో సముద్రంలో కొట్టుకుపోయారు. గ్రామస్తులు సమాచారంతో ఎస్సై వి.సుధాకర్ మృతదేహాలను పరిశీలించి ఒంగోలు రిమ్స్‌కు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. మృతి చెందిన కుటుంబాలకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఫోన్ ద్వారా పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. అలాగే వినాయక నిమజ్జన సమయంలో అందరూ జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.



మృతి చెందిన నాగరాజు, పాలచంద్రరావు

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-కొమరోలు

కుటుంబ కలహాల నేపథ్యంలో ఉరేసుకొని యువకుడు మృతి చెందిన సంఘటన కొమరోలు మండలం గుండ్రెడ్డిపల్లె గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన నరసింహులు(22) వృత్తిరీత్యా మార్కాపురంలో అంగన్‌వాడీ పాఠశాలలకు గుడ్లు, పాలు సరఫరా పనిచేస్తూ మార్కాపురంలో నివాసం ఉంటున్నాడు. మేనత్త కూతురును వివాహం చేసుకుంటానని తల్లిదండ్రులతో గొడవపడి తెల్లవారుజామున ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



నరసింహులు మృతదేహం

వాహనం ఢీకొని గేదెలు మృతి

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఎనిమిది గేదెలు మృతి చెందిన సంఘటన మండలంలోని కోవిలంపాడు గ్రామానికి సమీపంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద శనివారం వేకువజామున జరిగింది. రోడ్డుపై వెళ్తున్న గేదెలను అతివేగంతో వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతోనే ఈ సంఘటన జరిగి ఉంటుందని గ్రామస్తులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న వైద్యులు డాక్టర్ పి.వెంకట శివ సాయి, పశువైద్య సహాయకుడు శివ, సిఎస్పురం పశువైద్య చాలా అటెండర్ భువనగిరి ఆదినారాయణలు సంఘటన స్థలానికి వెళ్లి గాయాలైన గేదెకు వైద్య చికిత్స అందజేశారు. మృతి చెందిన గేదెల యజమానులు ఎవరూ సంఘటన స్థలానికి రాకపోవడంతో నడిరోడ్డుపై పడి ఉన్న గేదెలను స్థానిక పోలీసులు సైడ్ కాలవలో పడేశారు.

మాజీ ఎమ్మెల్యే ఇంట్లో చోరీకి యత్నం

ప్రజాశక్తి-మద్దిపాడు

మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు ఇంటి తలుపులను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో శనివారం వెలుగులోకి వచ్చింది. మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబుకు మల్లవరం గ్రామంలో ఓ ఇల్లు ఉంది. ప్రస్తుతం ఆయన విజయవాడలో నివాసం ఉంటుండగా ఆ ఇంటి వద్ద కాపలా ఉంటున్న వ్యక్తి అనారోగ్యం కారణంగా శుక్రవారం రాత్రి విధులకు రాకపోవడంతో కొందరు గుర్తు తెలియని దుండగులు ఇంటిలోని తలుపులను, కిటికీలను పగులగొట్టి చోరీకి ప్రయత్నించారు. ఇలాంటి ఘాతకానికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వద్ద సూపర్వైజర్‌గా పని చేస్తున్న పైనం శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పేద పిల్లలు.. మొదటి తరం విద్యార్థులు

(మొదటిపేజీ తరువాయి

పాఠశాలల్లో కూడా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని లక్ష్మణరావు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం 84 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలే ఉన్నారని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాలలో చదువురాని విద్యార్థులను గుర్తించాలని, వాళ్ల చదువులో వెనుకబడటానికి కారణాలు గుర్తించి అందుకు తగిన విధంగా విద్యాబోధన చేయాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తరగతిపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ఉపాధ్యాయులపై ఒత్తిడి ఉన్న మాట వాస్తవమేనని అయితే పాఠశాలకు కేంద్ర బిందువు విద్యార్థి అనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ మండలంలోని పాఠశాలలు, అందులో పని చేసే ఉపాధ్యాయులు చక్కగా పనిచేస్తున్నారని, ఎన్ఎంఎంఎస్, ట్రిబుల్ ఐటీ పరీక్షలకు విద్యార్థులను బాగా ప్రోత్సహించి ఇంకా మంచి ఫలితాలను సాధించాలని కోరారు. రైతులు, కౌలు రైతులు, భూములు కోల్పోయిన రైతుల సమస్యలను గురించి రాసేది ప్రజాశక్తి పత్రికేనని, ఆ పత్రికను ఆదరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పంగులూరు మండల మాజీ ఎంపీపీ, పూర్వ ప్రజాశక్తి విలేకరి నాగబోయిన రంగారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంత బాగా పనిచేస్తే సమాజం అంత ముందుకు వెళుతుందని చెప్పారు. తాను మండలాధ్యక్షుడుగా ఉన్నప్పుడు 1991లో ప్రభుత్వపరంగా అక్షర దీక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చామని, వయోజనులందరికీ చదువు గురించి వివరించి రాత్రి పాఠశాలలను నడిపామని చెప్పారు. అప్పటి జిల్లా కలెక్టర్ శ్యాంబాబు, ప్రత్యేక అధికారి జయప్రకాష్ నారాయణ వచ్చి అనేక కార్యక్రమాల్లో ఇక్కడ పాల్గొన్నారు. దేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ముందుకు వెళుతున్న అభివద్ధిపరంగా చూస్తే ముందుకు వెళ్లటం లేదని, దీనికి కారణం నిరక్షరాస్యత అని చెప్పారు. రోటరీ క్లబ్ పంగులూరు అధ్యక్షులు బత్తుల వీరనారాయణ మాట్లాడుతూ గురుపూజోత్సవాన్ని ప్రజాశక్తి సిబ్బంది నిర్వహించటం చాలా గర్వకారణమన్నారు. అనంతరం మండలంలోని 9 మంది ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి ప్రచురించిన టీచర్స్ డే ప్రత్యేక సంచికను మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు ఆవిష్కరించారు. కార్యక్రమానికి పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కార్యదర్శి బత్తుల సుబ్బారావు, ఏపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ కంకణాల శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి కే.నాగభూషణం, అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డేపల్లి వీరనారాయణ, విధ్యోన్నతి ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ, ప్రజాశక్తి బాపట్ల జిల్లా స్టాఫ్‌రిపోర్టర్ ఎన్.జయప్రకాష్, డివిజన్ ఇన్‌ఛార్జి బి.విజయ్‌కుమార్, పంగులూరు విలేకరి ఏలియా తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మండలాధ్యక్షుల నియామకం

వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షుడిగా ఇంద్ర భూపాల్ రెడ్డి

ప్రజాశక్తి-వెలిగండ్ల : టీడీపీ వెలిగండ్ల మండలం అధ్యక్షుడిగా కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి నియమితులయ్యారు. కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడిగా ఉన్న ఇంద్రభూపాల్ రెడ్డిని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి నమ్మినబంటుగా ఉంటూ ఆయన వెంటే ఉన్నాడు. 2009లో ఉగ్ర నరసింహరెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశాడు. ఉగ్ర నరసింహ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి స్వతంత్రుడిగా ఉంటూ ఉగ్ర సేనాను ఏర్పాటు చేశారు. ఆ సమయంలో వెలిగండ్ల మండల ఉగ్రసేన అధ్యక్షుడిగా పనిచేశాడు. 2019లో టీడీపీ కనిగిరి ఎమ్మెల్యే సీటు ఇచ్చినప్పుడు ఆయన వెంట ఉండి గెలుపుకు తీవ్రమైన కృషి చేశాడు. అనంతరం ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ రైతు అధ్యక్షునిగా ఇప్పటివరకు పనిచేస్తున్నాడు. మండల టిడిపి నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఇంద్ర భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిలబెట్టుకుంటానని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో శాసన సభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు. పదవి రావటానికి కృషిచేసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి, మండల నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



ఇంద్రభూపాల్‌రెడ్డి

పామూరు మండలాధ్యక్షుడిగా బొల్లా నరసింహరావు


పామూరు: టిడిపి పామూరు మండల పార్టీ అధ్యక్షులుగా బొల్లా నరసింహారావు నియమించినట్లు శుక్రవారం రాత్రి కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రకటించారు. శనివారం బొల్లా నరసింహారావు నివాసంలో మండలంలో ఉన్న 25 పంచాయతీల నుంచి అధిక సంఖ్యలో వచ్చి శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా బొల్లా నరసింహారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, తడికమళసుబ్బారావు, మెంట నరసింహారావు, అంచూరి వెంకటరెడ్డి, గుర్రం నాగేశ్వరావు, రహంతుల్లా , రసూల్ , యం. రమణయ్య సుబ్బారెడ్డి.



బొల్లా నరసింహంను సన్మానిస్తున్న నాయకులు

సీఎస్‌పురం మండలాధ్యక్షుడిగా బొబ్బూరి రమేష్

సీఎస్‌పురం: టిడిపి సిఎస్.పురం మండల అధ్యక్షుడిగా సీనియర్ నాయకులు బొబ్బూరి రమేష్ ఎన్నికయ్యారు. అలాగే సిఎస్.పురం టిడిపి పట్టణ అధ్యక్షులుగా మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో టీడీపీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. తమపై నమ్మకం ఉంచి తమకు పార్టీ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు నూతన టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్‌కు శాలువా కప్పి పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. పలువురు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా, శ్రీనివాస్, సింగిల్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, చింతపూడి గ్రామానికి చెందిన మండలటిడిపి నాయకులు గుంటి మడుగు శ్రీనివాస్‌వర్మ, మాజీ ఎంపీపీ తోడేటి పెద్దఅల్లూరయ్య, సిఎస్.పురం సర్పంచ్ శ్రీరామ్‌పద్మావతి, ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, క్లస్టర్ ఇన్‌చార్జిలు షేక్.రజ్జబ్ భాష, కె.వెంకటకొండయ్య, యూనిట్ ఇన్‌చార్జి చావా శేఖర్, చెర్లోపల్లి సర్పంచ్ కామనబోయిన వెంకటస్వామి, టిడిపి మహిళా నాయకురాలు జగన్నాథం లక్ష్మి, మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్.మహబూబ్ బాషా, సయ్యద్ దౌలత్ పఠాన్‌ఖాజా పాల్గొన్నారు.



బొబ్బూరి రమేష్, వెంకటాద్రిని సన్మానిస్తున్న దృశ్యం



కేక్ కట్ చేస్తున్న డిఆర్ఒ ఓబులేషు

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఏపీ జేఏసీ అమరావతి (మహిళా విభాగం) ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ బి. ఓబులేసు కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథులుగా ఏపీ జేఏసీ అమరావతి ప్రకాశం చైర్మన్ పి. మధుసూధనరావు, ఏపీ జేఏసీ మహిళా విభాగం కార్యదర్శి శ్రీదేవి, ఎపిఆర్ఏఎస్ఏ కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, ఎపి ఆర్ఏఎస్ఏ కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు బి.సాయి శ్రీనివాసరావు, ఎపిఆర్ఏఎస్ఏ జిల్లా సభ్యుడు వై.ప్రశాంత్, తిరుపతమ్మ, అనంతలక్ష్మి, లక్ష్మి హాజరయ్యారు. కార్యక్రమంలో మహిళల అభివద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు మీనా, హరిథ, మేరీ, లక్ష్మీ భాయ్ పాల్గొన్నారు.

వైద్య కళాశాలను ప్రభుత్వమే నిర్మించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య


సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లా కేంద్రమైన బాపట్లలో నిర్మిస్తున్న వైద్య కళాశాలను ప్రభుత్వమే నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య డిమాండ్ చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 5న జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 10 వైద్య కళాశాలలను పిపిపి పద్ధతిలో నిర్మించాలని తీర్మానించిందని అన్నారు. అందులో బాపట్ల వైద్య కళాశాల చేర్చారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో 60 ఎకరాల విస్తీర్ణంలో వైద్య కళాశాల పనులు ప్రారంభించారని అన్నారు. కళాశాల నిర్మాణ పనులు పునాదులు పూర్తి చేసిందని అన్నారు. ప్రభుత్వం మారడంతో మధ్యంత రంగా కళాశాల పనులు నిలిచిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ ఈ కళాశాలను నిర్మిస్తామని ప్రకటించారని అయితే ప్రభుత్వం ప్రవేటు వ్యక్తులకు అప్పజెప్పి నిర్మిస్తామని మంత్రివర్గం ప్రకటించిందని అన్నారు. ఈ నిర్ణయం వల్ల ఈ ప్రాంతానికి తీరని నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ద్వారా పనులు జరిగితే వైద్య విద్యార్థులకు తక్కువ ఖర్చుతో వైద్య విద్య అభ్యసించే అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ ప్రాంతంలో అనేక ఆరోగ్య సమస్యలతో గుంటూరు, విజయ వాడ వంటి ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే వారికి తక్కువ ఖర్చుతోనే ఇక్కడ వైద్య సదుపాయాలు కల్పించవచ్చని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఇక్కడ వైద్య కళాశాల్లో వైద్యం చేయించుకోవాలంటే ఖరీదైందిగా ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆధీనంలో బాపట్ల వైద్య కళాశాల నిర్మించి ప్రజలకు మేలు జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. బాపట్ల జిల్లాగా రూపుదిద్దుకున్నాక ఈ వైద్య కళాశాల పూర్తి స్థాయిలో ఏర్పాటయితే ఈ ప్రాంత అభివృద్ధికి మరింత దోహద పడుతుందని అన్నారు. అదే ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తే ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. ప్రైవేటు సంస్థల లబ్ధికే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవటం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలకు విద్య, వైద్యం ఉచితంగా అందించాల్సిన ప్రభుత్వం వైద్యాన్ని ప్రైవేట్ పరం చేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఇప్పటికైనా నిర్ణయం మార్చుకొని బాపట్ల వైద్య కళాశాలను ప్రభుత్వమే నిర్మించి ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడంతోపాటు ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

యూరియా కోసం రైతుల పాట్లు

డెల్టా ప్రాంతంలో వరినట్లు మొదలై 40 రోజులౌతోందని గంగయ్య అన్నారు. ప్రస్తుతం వరికి యూరియా అవసరం ఉందని, రైతుల అవసరం మేరకు ప్రభుత్వం యూరియా సరఫరా చేయడం లేదని అన్నారు. ప్రభుత్వం యూరియా సరఫరాపై పటిష్టమైన చర్యలు చేపట్టడం లేదని అన్నారు. దీన్ని ఆసరాగా తీసుకుని వ్యాపారులు బ్లాక్ మార్కెట్ ద్వారా రూ.250కి విక్రయించాల్సిన యూరియా రూ.400కి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. దీనికి తోడు యూరియా కొనాలంటే ఇతర మందులు జోడించి వీటిని కొంటేనే యూరియా వస్తుందని వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ఇదిలా ఉండగా యూరియా కొరత లేదని అధికారులు ప్రకటస్తున్నారని, రైతు సేవ కేంద్రాలు, సొసైటీల వద్ద రైతులు యూరియా కోసం బారులు తీరిన పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. గత రెండు రోజులుగా నియోజకవర్గంలోని పిట్టలవానిపాలెంలో ఈ పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. అనేక ప్రాంతాల్లో యూరియా కోసం రైతులు రోజుల తరబడి నిలబడి ఎదురు చూస్తున్నారని అన్నారు. రైతులకు యూరియా సమస్య తీర్చేందుకు బ్లాక్ మార్కెట్ అరికట్టి యూరియా సరఫరా పెంచాలని కోరారు. రైతు సేవా కేంద్రాలు, సొసైటీల్లో తగినంత యూరియా నిల్వలు ఉంచి రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయాలని కోరారు.



నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్షాల నాయకులు

ట్రంప్ టారీఫ్ పెంపుపై నిరసన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతీయ సరుకులపై సుంకాన్ని 50 శాతంకు పెంచిన నిర్ణయానికి వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో స్థానిక చావలి సెంటర్లో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు మురుగూరు సత్యనారాయణ, బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ టారిఫ్ పెంపుతో రాష్ట్రంలో ఆక్వా, టెక్స్‌టైల్స్, గార్మెంట్స్ రంగాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని అన్నారు. రొయ్యల ధరలు పడిపోవడంతో తీరప్రాంత రైతులు సంక్షోభంలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వేలాది మంది మహిళా కార్మికుల ఉపాధి ప్రమాదంలో పడిందని అన్నారు. వీసా నిబంధనలు కఠినతరం చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారిందన్నారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ నాయకులు బండారు శ్రీనివాసరావు, గొట్టుముక్కల బాలాజీ, వి శ్రీనివాసరావు, కె మోహనరావు, పి మనోజ్, దీపాల సత్యనారాయణ, బట్టు నాగా మల్లేశ్వరరావు, జి నాగరాజు, మర్రివాడ వెంకట్రావు, కె సీతారామయ్య, డివి కోటేశ్వరరావు పాల్గొన్నారు.


అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు మరదాప కోటేశ్వరరావు

'మరదప'కు రోటరీ నేషన్ బిల్డర్స్ అవార్డు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని ఆరేపల్లి ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు మరదాప కోటేశ్వరరావు రోటరీ నేషన్ బిల్డర్స్ అవార్డును అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రేపల్లెలో రోటరీ క్లబ్ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధాన ఉత్సవం నిర్వహించారు. ఆధ్యాత్మిక ప్రవచనకర్త, టిటిడి పుస్తక రచయిత, సంగీత కళాకారుడు, హార్మోనిస్టు, డిఆర్‌పిగా శిక్షణ తీసుకొని క్వాలిటీ ఇంపార్టెంట్ ప్రోగ్రాం మ్యాజిక్ అండ్ మ్యూజిక్‌కు మండలంలోని ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. రాష్ట్రస్థాయి కాంపిటీషన్లో మురిపించే మువ్వల పాటకు లక్ష గణార్చన హైదరాబాద్ పాల్గొని కూచుభట్ల ఆనంద చేతుల మీద ప్రశంసా పత్రం అందుకున్నారు.


భాష్యం స్కూల్లో గ్రీన్ డేలో పాల్గొన్న చిన్నారులు

చిన్నారులు మొక్కలు నాటి పెంచాలి

ప్రజాశక్తి - బాపట్ల

బాల్య దశ నుండే చిన్నారుల్లో మొక్కలు నాటే అలవాటు పెంపొందించాలని భాష్యం పాఠశాల జోనల్ ఆఫీసర్ హృదయ్ పేర్కొన్నారు. గ్రీన్ డే సందర్భంగా పట్టణంలోని భాష్యం స్కూల్లో విద్యార్థులతో నిర్వహించిన పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు ముందుండాలని అన్నారు. ప్రీ ప్రైమరీ విద్యార్థిని పల్లవిత నెమలి వేషధారణ ఆకట్టుకుంది. మొక్కల పెంపకంతోనే పర్యావరణం బాగుంటుందని అన్నారు. భావితరాలకు మొక్కల పెంపకం ఆవస్యతక వివరించాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే కార్మిక సమస్యల పరిష్కారం

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందర్



మాట్లాడుతున్న మజుందర్

ప్రజాశక్తి - వేమూరు

కార్మిక వర్గ సమస్యలు ఐక్య పోరాటాలతోనే పరిష్కారం అవుతాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ అన్నారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో శనివారం జరిగిన సిఐటియు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కార్మిక వర్గ సమస్యలు పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యంగా వ్యహరిస్తుందని అన్నారు. ఎన్నికల ముందు స్కీం వర్కర్లకు వేతనాలు పెంచుతామని, అంగన్‌వాడీల 42 రోజుల సమ్మె సందర్భంగా శిబిరాలను సందర్శించి హామీ ఇచ్చిన టిడిపి నాయకులు నేడు ఆ విషయంపై మాట్లాడటం లేదని అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక వర్గ సమస్యలపై రాజీ లేని పోరాట%శీ% కొనసాగిస్తామని అన్నారు. రాబోయే కాలంలో కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం, భవిష్యత్తు కర్తవ్యాలు చర్చించేందుకు ఈ నెల 27, 28 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభలు రేపల్లెలో జరుగుతున్నాయని అన్నారు. 27న బహిరంగ జరుగుతుందని, ఈ సభల్లో ఉద్యోగులు కార్మికులు, స్కీం వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశానికి పి మనోజ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి అగస్టీన్, బొనిగల సుబ్బారావు, శ్రీను, భాగ్యమ్మ పాల్గొన్నారు.

27, 28 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభలు

జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ మణిలాల్, సిహెచ్ మజుందార్



మాట్లాడుతున్న మజుందార్

ప్రజాశక్తి - రేపల్లె

సెప్టెంబర్ 27, 28 తేదీలో సిఐటియు జిల్లా 2వ మహాసభలు శ్రీ శుభంకర ఎలైట్‌లో జరుగనున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ తెలిపారు. సిఐటియు నియోజకవర్గ స్థాయి విస్తృతస్థాయి సమావేశం కె ఝాన్సీ అధ్యక్షతన సిఐటియు కార్యలయంలో శనివారం నిర్వహించారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ మణిలాల్, సిహెచ్ మజుందార్ మాట్లాడారు. సిఐటియు 1970లో ఏర్పడినప్పటి నుండి ఉద్యోగులు, కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. బ్యాంకు, ఇన్సూరెన్స్, టెలికం, రైల్వే, విద్యుత్, పోస్టల్, ఆర్టిసి, విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలో లేకపోతే ఎన్నో అవరోధాలు వస్తాయని చెప్పటమే కాకుండా వాటి రక్షణ కోసం గత 20ఏళ్లలో దేశవ్యాప్త సమ్మెలు, పోరాటాలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రవేటు రంగాల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల కోసం నిత్యం పోరాడుతున్న సిఐటియు జిల్లా 2వ మహాసభలు సెప్టెంబర్ 27, 28 తేదిల్లో పట్టణంలోని శ్రీ శుభమస్తు ఎలైట్‌లో జరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగ, కార్మిక ఐక్యతను ప్రదర్శిస్తూ సెప్టెంబర్ 27న కార్మిక ప్రదర్శన, నెహ్రూబొమ్మ సెంటర్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిఐటియు పోరాటాలతో అనేక హక్కులు, రాయితీలు కార్మికులకు సాధించినట్లు తెలిపారు. పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. యజమానులకు అనుకూలంగా మార్చిన లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు పోరాడాలని అన్నారు. సభకు కార్మికులు, ప్రజలు తరలి రావాలని కోరారు. సమావేశంలో అంగన్‌వాడి, ఆశ, మున్సిపల్, విద్యుత్, భవన నిర్మాణం, రైస్ మిల్ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు, అంకమ్మ తల్లి బజార్ ముఠా వర్కర్స్ యూనియన్, సిమెంట్, ఇసుక, ఎడ్లబండ్ల యూనియన్స్ కె ఝాన్సీ, జె ధర్మరాజు, దానమ్మ, సుబ్బారావు, బుజ్జి, మాణిక్యరావు, డి ప్రభాకరరావు, పి మనోజ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రేఖా ఎలిజిబెత్


సమ్మె హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి - చీరాల

ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) వేటపాలెం ప్రాజెక్టు మహాసభ స్థానిక ఎన్జీఒ భవనంలో శనివారం నిర్వహించారు. ప్రాజెక్టు అధ్యక్షురాలు పి ప్రమీల అధ్యక్షతన జరిగిన సభలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి రేఖ ఎలిజిబెత్ మాట్లాడారు. సంఘం దీర్ఘకాల పోరాట ఫలితంగా అనేక జీఒలు సాధించుకున్నట్లు చెప్పారు. గ్రాడ్యుటీ, 62ఏళ్ల వయోపరిమితి పెంపుదల, మరణించిన వారికి మట్టిఖర్చులు, హెల్పర్స్‌కు ప్రమోషన్, వయోపరిమితి పెంపుదల వంటి అనేక నిర్ణయాలు ప్రభుత్వం అమలు చేయించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో 42 రోజుల సమ్మెకు సంబంధించిన వేతనాల సమస్య పెండింగ్‌లో ఉందని అన్నారు. వేతన పెంపుదలకు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. గౌరవాధ్యక్షులు ఎం వసంతరావు మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రైవేటీకరణ ప్రమాదం పొంచి ఉందని అన్నారు. సిఐటియు అధ్యక్షులు ఎన్ బాబురావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని అన్నారు. కార్మిక వర్గం ఐక్యంగా పోరాడితేనే వాటిని అడ్డుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు ప్రమీల, ప్రధాన కార్యదర్శి ఏబ్యూలా, కోశాధికారి శిరీషతోపాటు మరో 25 మందితో కమిటీ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాళ్లు జి సుజీవన, జ్యోతి, నిర్మల, సులోచన, గంట పద్మ పాల్గొన్నారు.

తురకపాలెం గ్రామస్తులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - చీరాల



డాక్టర్ ఐ బాబురావు

కలుషిత నీటి కారణంగా మాల్డియోసిస్ అనే అరుదైన వ్యాధితో గుంటూరు జిల్లా తురకపాలెం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొని గత కొద్ది రోజుల్లోనే 48 మంది మరణించారని వైసిపి డాక్టర్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఐ బాబురావు పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తక్షణమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరారు. సురక్షిత తాగునీరు సరఫరా చేయాలని కోరారు.

సిఐటియు జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

సిఐటియు ప్రకాశం జిల్లా 13వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం విజ్ఞప్తి చేసింది. ఆ స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. నవంబర్ 7, 8, 9 తేదీల్లో దర్శిలో నిర్వహిస్తున్న సభలను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు సాధించిన హక్కులను తొలగించేలా 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చిందన్నారు. వీటికి వ్యతిరేకంగా సిఐటియు దేశవ్యాప్తంగా పోరాటాలు చేస్తోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అధానీ, అంబానీల వంటి కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నాలను అడ్డుకునేందుకు నిరంతరం పోరాటం కొనసాగుతుందన్నారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం, రిటైర్మెంట్ ప్రయోజనాలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల శాశ్వతీకరణ కోసం సమ్మెలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్, జిఎస్‌టి. భారాలపై కేంద్ర, ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యమాలు కొనసాగుతాయని తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగ, కార్మిక వర్గాలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, వివిధ రంగాల్లో కార్మికులతో చేసిన ఒప్పందాలను అమలు చేయాలని నిరంతర పోరాటం చేస్తామని చెప్పారు. టోల్‌ప్లాజా, గ్రానైట్, డిజైన్ స్లేట్, గ్రామ పంచాయతీలు, గ్రీన్ అంబాసిడర్లు, మున్సిపల్, మధ్యాహ్న భోజన పథకం, విఎఎ, ఆటో, బిల్డింగ్, సివిల్ సప్లై రంగాల్లో వేతన సమస్యలు, ఉద్యోగ భద్రత, తొలగింపులపై పోరాడి విజయాలు సాధించిన విషయాన్ని వివరించారు. భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించుకునేందుకు, కార్మిక వర్గాన్ని ఐక్యం చేసే వేదికగా దర్శిలో నిర్వహిస్తున్న మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, నాయకులు జివి. కొండారెడ్డి, జి. శ్రీనివాసులు, చీకటి శ్రీనివాసులు, పి.కల్పన, నగర కన్వీనర్ టి. మహేష్, కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి : ఎంపిపి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలో వివిధగ్రామాల్లో గుర్తించిన 2,917 మంది నిరక్ష్యరాసులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఎంపిపి నలమలపు అంజమ్మ తెలిపారు స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఎపిఎం నరేంద్రకుమార్ అధ్యక్షతన ఉల్లాస్- అక్షర ఆంధ్ర స్వచ్ఛంద బోధకులకు శనివారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఇఒ రమణయ్య మాట్లాడుతూ అక్షర ఆంధ్ర కార్యక్రమానికి విద్యాశాఖ ద్వారా తోడ్పాటు అందిస్తామన్నారు. ఎంపిడిఒ టి. రవికుమార్ మాట్లాడుతూ విఒఒలు స్వచ్ఛంద బోధకులకు ఆదర్శంగా నిలవాలన్నారు. డిఎల్‌డిఒ సువార్త మాట్లాడుతూ అక్షర ఆంధ్ర నిరక్ష్య రాసులకు వరమని తెలిపారు. వయోజన విద్య డివిజనల్ సూపర్ వైజర్ పోతురాజు మాట్లాడుతూ 2917 మంది నిరక్ష్యరాసులను అక్షరరాసులుగా తీర్చిదిద్దేందుకు లక్ష్యంగా తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు, విఒఎలు పాల్గొన్నారు.


అనీల్‌కుమార్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపల్ మూర్తి

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-జరుగుమల్లి

విద్యార్థులు భవిష్యత్తులో తాము చేపట్టాల్సిన పరిశోధన, ప్రాజెక్టులు, నూతన ఆవిష్కరణల్లో ఉన్న అవకాశాలను అవగాహన చేసుకోవాలని డాక్టర్ పి. అనీల్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. 5జి,లాట్, స్మార్ట్ డిఫెన్స్ సిస్టమ్స్, కత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సాంకేతికతలు దేశ భద్రతలో ఎంత ప్రాముఖ్యత కలిగి ఉన్నాయన్నారు. వల్లూరు లోని పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఇఇఇ) విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక నైపుణ్య కోర్సుపై శనివారం వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ పి. అనీల్‌కుమార్ మాట్లాడుతూ రక్షణ రంగంలో జరుగుతున్న ఆధునిక పరిశోధనలు, కొత్త సాంకేతిక పరిజ్ఞానాలు, శాస్త్ర సాంకేతిక రంగంలో భారతదేశం సాధిస్తున్న విజయాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం అనిల్‌కుమార్‌ను పేస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివికె. మూర్తి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ తెలిపారు. , ప్రిన్సిపల్ డాక్టర్ జివికె. మూర్తి, డీన్ అకాడెమిక్స్ డాక్టర్ సివి. సుబ్బారావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, విభాగాధిపతి బి.నాగరాజు, కోఆర్డినేటర్ బి.విజయ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

'అన్నదాత పోరు' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మద్దిపాడు

ఈనెల 9న నిర్వహిస్తున్న అన్నదాత పోరును జయప్రదం చేయాలి మాజీ మంత్రి, వైసిపి సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున కోరారు. స్థానిక గడియపూడి కాలనీలోని వైసిపి కార్యాలయంలో రైతన్నకు బాసటగా వైసిపి ఎరువుల బ్లాక్ మార్కెట్‌కు వ్యతిరేకం నిర్వహిస్తున్న అన్నదాత పోరు కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు మండల అప్పారావు, ఎంపిపి వాకా అరుణ కోటిరెడ్డి, వైసిపి సంతనూతలపాడు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు పల్లపాటి అన్వేష్, రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శి పైనం శ్రీనివాసరావు,జిల్లా యువజన విభాగం కార్యదర్శి కంకణాల సురేష్, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ సన్నపురెడ్డి రవణమ్మ, రాష్ట్ర కల్చరల్ వింగ్ కార్యదర్శి కాకర్లపూడి రజిని, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి మండవ బాలచందర్, మద్దిపాడు మండల యువజన విభాగం అధ్యక్షుడు మంద ప్రసాద్, మద్దిపాడు మండలం ఎస్‌సి సెల్ అధ్యక్షుడు రాయపాటి విల్సన్, మద్దిపాడు కల్చరల్ వింగ్ అధ్యక్షుడు కావూరి ఏసోబు, వైసిపి యువ నాయకుడు డాకా రాజీవ్ రెడ్డి, మద్దిపాడు మాజీ సర్పంచి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి మేరుగ నాగార్జున

చిరు ధాన్యాలతో ప్రయోజనం


ప్రజాశక్తి -నాగులుప్పలపాడు


చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్ధాలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్ వైజరు ప్రమీల తెలిపారు. మండల పరిధిలోని మాచవరం ,రాపర్ల గ్రామాల్లో శనివారం పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించార. గర్భిణులు, బాలింతలు , పిల్లలు రక్తహీనత మరియు పోషకాహార లోపం బారిన పడకుండా ఉండాలంటే మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. గుడ్లు ఆకుకూరలు ఎక్కువగా తినాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

వేల్పుల సింగయ్యకు ఘన సన్మానం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు వేల్పుల సింగయ్య ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపిపి కూనపరెడ్డి హైమావతి, టిడిపి సీనియర్ నాయకుడు కూనపురెడ్డి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో వేల్పుల శింగయ్యను ఆయన సతీమణి కోటేశ్వరమ్మను శనివారం ఘనంగా సన్మానించారు. అదేవిధంగా వలేటి రవిశంకర్ రెడ్డి, కేత చంద్రశేఖర్, గంజి సుబ్బారావు, చల్లా, కాకా శ్రీనివాసరావు, మేకల అంకమ్మరావు, మేకల నరేష్ , కృష్ణ ఆధ్వర్యంలోనూ సన్మానించారు. బింగినపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు సన్నెబోయిన మాలకొండయ్య ఆధ్వర్యంలో వేల్పుల సింగయ్యను టిడిపి మండల అధ్యక్షుడు మీంచల బ్రహ్మయ్య, క్లస్టర్ ఇన్‌చార్జి సుదర్శి ప్రసాదరావు సన్మానించారు. శీలం సుబ్రహ్మణ్యం, నర్రా రాంబాబు, బొడ్డు బాలకోటయ్య ఆధ్వర్యంలోనూ శింగయ్యను సన్మానించారు.


వేల్పుల శింగయ్యను సన్మానిస్తున్న టిడిపి నాయకులు


అల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి నూతన కమిటీ

అల్లూరు దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - బాపట్ల

పిట్టలవానిపాలెం మండలం అల్లూరు లక్ష్మీనరసింహ స్వామి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో దేవస్థానంలో శనివారం నిర్వహించారు. దేవస్థానం నూతన కమిటీ చైర్మన్‌గా పి రవివర్మ, సభ్యులు టి భాగ్యలక్ష్మి, బి మల్లేశ్వరి, ఎన్ లక్ష్మణ స్వామి, వైవి రామారావు, బి గిరి కుమారి, కె నరసింహమూర్తి, పి పిచ్చమ్మ, పి సుబ్రహ్మణ్య రాజు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు మురళి, గ్రామస్తులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఎంపిడిఒ వెంకటస్వామి

మన మిత్ర యాప్ సేవలపై అవగాహన

ప్రజాశక్తి - పర్చూరు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన మిత్ర యాప్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జ్ ఎంపిడిఒ వెంకటస్వామి తెలిపారు. మండలంలోని కొల్లవారిపాలెం సచివాలయాన్ని ఆయన శనివారం సందర్శించారు. 709 రకాల సేవలను మన మిత్ర వాట్సాప్ 9552300009 నెంబర్ ద్వారా పొందవచ్చని చెప్పారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని అన్నారు.

9న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - అద్దంకి


ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 09న మంగళవారం శింగరకొండ రోడ్డులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నైపుణ్య అభివృద్ధి అధికారి పి ప్రణయ్, కళాశాల ప్రిన్సిపల్ లాజరేష్ బాబు తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు గోపీనాథ్ 94406 35677, రమేష్ 99499 14337 సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 9988853335లో సంప్రదించ వచ్చని తెలిపారు.

గ్రామాభివృద్ధికి సహకారం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతరంలో గుంటూరు బొమ్మిడాల పోగాకు కంపెనీ, ప్రేరణ స్వచ్ఛంద సేవ సంస్థ గ్రామ అభివృద్ధిపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. గ్రామ కార్యదర్శి దొప్పలపూడి మోహన్ బాబు అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని బొమ్మిడాల కంపెనీ, ప్రేరణ సంస్థ ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ప్రేరణ సిఈఒ నాగలక్ష్మి మాట్లాడుతూ ఇది కేవలం ప్రాథమిక సమాచారం కోసం పెద్దలతో చర్చిస్తున్నట్లు తెలిపారు. బిటిసి సౌత్ బ్రాంచ్ ఇంచార్జి జయచంద్ర మాట్లాడుతూ చింతపల్లిపాడు, అనంతవరం, గన్నవరం, సూరవరపుపల్లి గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిటిసి బయ్యార్ పోసి బాబు, భారతి, యస్వంత్, ఏసు మరియమ్మ, సీమ, శాంతి, గ్రామ పెద్దలు రామాంజనేయులు, సుబ్బయ్య, వంశీ, వాసు, రామేశ్వరరావు, రాజారావు, భూలక్ష్మి, సుబ్బాయమ్మ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం



రోజారమణి దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు ఓలేటి రోజా రమణి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వి సురేష్ కుమార్ మాట్లాడుతూ గురుపూజోత్సవం ప్రాధాన్యత వివరించారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఓలేటి రోజా రమణిని, ఉపాధ్యాయులను విద్యార్థులు చేత సన్మానం చేశారు. పాఠశాల హెచ్‌ఎం రామ కోటేశ్వరరావు, అత్తోట సుగుణ కుమారి, కోటేశ్వరమ్మ, ఉమామహేశ్వరరావు, మురళీధరరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, సుబ్బారావు, అనూల్ హక్, చేబ్రోలు శ్రీనివాసరావు, లక్ష్మీ పార్వతి, సత్యరత్నను, ఉపాధ్యాయులు కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావును సన్మానించారు.

కారంచేడు : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా కలెక్టర్ వెంకట మురళి చేతుల మీదుగా అవార్డు అందుకున్న స్థానిక ఎన్టీఆర్ కాలనీ పాఠశాల హెచ్‌ఎం విజయ చంద్రను ఆ కాలనీ ప్రజలు శనివారం ఘనంగా సన్మానించారు. కాలనీలోని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయురాలు విజయ చంద్రకు అవార్డు రావడం ఆనందంగా ఉందని అన్నారు.

చెరుకుపల్లి : మండలంలోని ఆరేపల్లి పాఠశాల ఉపాధ్యాయులు మహ్మద్ అక్రమ్ గోరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా శనివారం ఘనంగా సన్మానం చేశారు. జెవివి జిల్లా నాయకులు ఇంకొల్లు రంగారావు, కాటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి రామకృష్ణ, నిసార్ అహ్మద్, పి వెంకటేశ్వరరెడ్డి, కె మురళి బాబు, ఎన్ గోపికృష్ణ, తాతా సుబ్బారావు, అంగన్‌వాడి టీచర్ యు భోగేశ్వరి, హెచ్‌ఎం కాటూరి నాగేశ్వరరావు, మరదాప కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఎస్‌ఎంసి చైర్మన్ పి గోవర్ధనరెడ్డి, వైస్ చైర్మన్న సీమ్మ పాల్గొన్నారు.


ఉపాధ్యాయురాలును సన్మానిస్తున్న కారంచేడు గ్రామస్థులు



మహమ్మద్ అక్రమ్ గోరీని సన్మానిస్తున్న దృశ్యం

బాల్య వివాహాలు చేయకూడదు


మిషన్ శక్తి ప్రోగ్రాంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్

ప్రజాశక్తి - పర్చూరు

బాల్య వివాహాలు చేయరాదని, అలా చేస్తే చట్ట రీత్యా నేరమని మండలంలోని ఉప్పుటూరు ప్రభుత్వ హెూమియో వైద్యులు డాక్టర్ డి చంద్రశేఖర్ తెలిపారు. గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు మిషన్ శక్తి ప్రోగ్రాంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి నీలం వెంకట రామకృష్ణ, అంగన్‌వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపల్లె : విద్యార్థినిలు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సిడిపిఒ ఎం సుచిత్ర అన్నారు. పట్టణంలోని ఆంధ్రరత్న పాఠశాల్లో నిర్వహించిన జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో హిమబిందు, అరుణ, మల్లేశ్వరి, స్వప్న, వరలక్ష్మి, జెస్వీత పాల్గొన్నారు.

వేటపాలెం : స్థానిక జడ్పీ హైస్కూల్లో బాలికలకు రుతుక్రమంలో వచ్చిన మార్పులు విశదీకరించి, తగిన జాగ్రత్తలపై అవగాహన సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సజ్జ పుష్పవల్లి మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్‌హెచ్‌పి శిరోరాణి, మహిళా పోలీసు పద్మజ, సఖి ప్రోగ్రాం సిసి బేబీ పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని పూనూరు, చిన్నమాలపల్లి అంగన్‌వాడి కేంద్రాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పూనూరు ఉన్నత పాఠశాల పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిడిపిఓ జి సుభద్ర, ఎంఎల్‌హెచ్‌పి డి రేణుక, ఎఎన్‌ఎం కె సలోమి, ఎల్ జ్యోతి, భారతి, వై రమాదేవి, వై రత్నకుమారి, జి కోటేశ్వరమ్మ, బి వసంత లక్ష్మి, జి నవమ్మ, సుజాత పాల్గొన్నారు.

భట్టిప్రోలు : బాలికలకు చట్ట ప్రకారం 18 ఏళ్లు నిండేంతవరకు వివాహ ప్రయత్నాలు చేయరాదని, ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి లక్ష్మీదేవి సూచించారు. మండలంలోని ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో కిషోర్ బాలికలకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సంపూర్ణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న భట్టిప్రోలు సిడిపిఓ లక్ష్మిదేవి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

రైతు సమస్యలపై వైసిపి పోరుబాట

ప్రజాశక్తి - వేమూరు

యూరియాను అదనపు ధరకు అమ్ముకునేందుకు కూటమి నాయకులు నిల్వ చేసి యూరియా కొరత సృష్టిస్తున్నారని వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు ఆరోపించారు. చెరుకపల్లిలోని వైసిపి కార్యాలయంలో రేపల్లె ఇన్‌ఛార్జి డాక్టర్ ఈవూరు గణేష్‌తో కలిసి విలేకరుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడారు. ఖరీఫ్ సీజనలో రైతులకు అరకొర యూరియా ఇవ్వడంతో రైతులు యూరియా కోసం నానా బాధలు పడుతున్నారని, తెలుగుదేశంలోని కొంత మంది పెద్ద రైతులు యూరియాను నిల్వ చేసుకున్నారని అన్నారు. డాక్టర్ ఈవూరు గణేష్ మాట్లాడుతూ చిన్న రైతులు, కౌలు రైతులు యూరియా కోసం సొసైటీల వద్ద పడిగాపులు కాస్తున్నారని అన్నారు. యూరియా కొరత వల్ల పంటకు సకాలంలో ఎరువు వేయకపోవడంతో దిగుబడులు తగ్గుతాయన్నాని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు, కౌలు రైతులకు సకాలంలో యూరియా అందజేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యపై ఈ నెల 9న రైతులతో కలిసి రేపల్లె ఆర్డిఓను కలిసి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాత పోస్టర్‌ను ఆవిష్కరించారు.

పెరిగిన ఆర్టీసీ ఆదాయం

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక డిపో నందు స్త్రీ శక్తి పథకం అమలు తరువాత మహిళా ప్రయాణికుల ఆదరణ మేరకు రోజు వారి ఆదాయం రూ.10 లక్షల నుండి రూ.12.50 లక్షల వరకు పెరిగిందని డిపో మేనేజర్ బెల్లం రామ మోహనరావు తెలిపారు. మహిళా ప్రయాణికులు స్త్రీ శక్తి పథకం ముందు ప్రయాణించే వారి కన్నా 60శాతం పెరిగిన ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనపు ట్రిప్పులు పెంచేందుకు, బస్సు లేని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. అద్దంకి నుండి చిలకలూరిపేటకు వయా వరపర్ల, వైదన రూట్లో అదనంగా రెండు ట్రిప్పులు , విద్యార్థుల అవసరం కొరకు చందలూరు హైస్కూల్ నుండి కొణికి వరకు బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అద్దంకి నుండి ఇంకొల్లుకు వయా చందులూరు రెండు ట్రిప్పులు వయా పంగులూరుపై ఒకటి ట్రిప్పు పెంచినట్లు తెలిపారు. గతంలో బస్సు సౌకర్యం లేని మణికేశ్వరంకు రెండు ట్రిప్పులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణ సమీపంలోని ఆర్టీసీ కాలనీలో నివాసం ఉంటున్న తిరుపాలురెడ్డి భార్య ఉషారాణి (25) ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతురాలికి ముగ్గురు పిల్లలున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు లైన్ల మరమ్మత్తుల కారణంగా రామ్ నగర్ పరిధిలోని రాంనగర్, ఒంగోలు రోడ్డు, రాజీవ్ కాలనీ, జగనన్న కాలనీ, గ్యాస్ గోడెన్, నర్రావారిపాలెం, బలిజిపాలెం, శ్రీనగర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక విద్యుత్తు సరఫరా నిలపవేయనున్నట్లు విద్యుత్ డిఇఎం దామోదరం తెలిపారు.



వాటర్ కూలర్ బహుకరిస్తున్న దృశ్యం

వాటర్ కూలర్ బహూకరణ

ప్రజాశక్తి - కారంచేడు

స్థానిక తహశీల్దారు కార్యాలయానికి మంచినీటి వసతి కోసం రిఫ్రిజిటర్‌ను శనివారం బహుకరించారు. స్థానిక మల్లేశ్వర స్వామి దేవస్థాన పాలక మండలి సభ్యుడు మువ్వల కాశీ విశ్వనాథం కూలింగ్ రిఫ్రిజిరేటర్‌ను అందజేశారు. కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో అందించినట్లు తెలిపారు. ప్రజల దాహార్తి తీర్చేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా తహశీల్దారు నాగరాజు, సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాశక్తి 7
ఆదివారం 7 సెప్టెంబర్ 2025



సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న ఆనందబాబు

సీఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని భట్టిప్రోలుకు చెందిన నలుగురు, అద్దేపల్లికి చెందిన ఇద్దరు, ఐలవరంకు చెందిన ఇద్దరు, పల్లెకోనకు చెందిన ఇద్దరు, కోనేటిపురం, గుత్తావారిపాలెం గ్రామాలకు చెందిన నలుగురు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. చికిత్సకు అయిన బిల్లును శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి సిఫార్సు చేశారు. ఆయన సిఫార్సుతో మంజూరైన రు.4,90,047 విలువైన చెక్కులను శనివారం అందజేశారు. కార్యక్రమంలో రాయన ప్రసాదరావు, తూనుగుంట్ల సాయి బాబా, గొట్టుముక్కల లెనిన్, గోపాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోన రఘుపతి

పిపిపి విధానాన్ని అడ్డుకుంటాం

ప్రజాశక్తి - బాపట్ల

వైద్య కళాశాలలను పిపిపి పద్ధతిలో నిర్మాణం చేయాలనుకునే విధానం అడ్డుకుంటామని మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి పేర్కొన్నారు. ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దాతల సహకారంతో సేకరించిన స్థలంలో రూ.82కోట్లు ఈపాటికే ఖర్చు పెట్టిన బాపట్ల వైద్య కళాశాలను పిపిపి విధానంలో కేటాయిస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. అవసరమైతే ప్రజలను కూడగట్టి పార్టీలకు అతీతంతంగా న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, కాగిత సుధీర్ బాబు, మరుప్రోలు ఏడుకొండలరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, మచ్చా శ్రీనివాసరెడ్డి, తన్నీరు అంకమ్మరావు, జోగి రాజా, ఆడే చందు, ఎన్ శ్రీహరి ప్రసాద్, పెద్దపులుగువారిపాలెం సర్పంచి శ్రీనివాసరావు, నక్కా వీరారెడ్డి, రెడ్డిరెంకయ్య, అడ్వకేట్ రవి పాల్గొన్నారు.

వైసిపి ఎస్సీ సెల్ కమిటీ నియామకం

ప్రజాశక్తి - చీరాల

వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వాసుమల్ల వాసు ఆధ్వర్యంలో ఎస్సీ విభాగ కమిటీ నియమిస్తున్నట్లు పేర్కొంది. వైసిపి కార్యాలయం నుండి నూతన కమిటీ సభ్యుల పేర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ వైసిపి పట్ల అంకితభావం, క్రమశిక్షణతో పని చేస్తున్నానని, తనకు రాజకీయ గురువు భావించే టిజేఆర్ సుధాకర్ బాబు తనకు అప్పగించిన బాధ్యతల రీత్యా పార్టీ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని అన్నారు. ఎస్సీ విభాగం అన్ని రంగాల్లో ముందంజలో ఉంటుందని అన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శి సాంబశివరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు టిజేఆర్ సుధాకర్ బాబు, జిల్లా వైసిపి అధ్యక్షుడు మెరుగు నాగార్జునకు కృతజ్ఞతలు తెలిపారు.

పంగులూరు : వైసిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా సందిపోగు రవీంద్ర (బుజ్జి) ఎంపిక య్యారు. ఈ మేరకు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వాసు నుండి ఉత్తర్వులు అందినట్లు రవీంద్ర చెప్పారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తన మీద నమ్మకం తో ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, వైవి భద్రారెడ్డి, వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ హనిమిరెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఈద శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



ఎస్ రవీంద్ర (బుజ్జి)

భట్టిప్రోలుకా..? ముక్కు మూసుకోవాల్సిందే..

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలుకు వివిధ గ్రామాల నుండి రావడానికి ప్రజలు బెంబేలె త్తుతున్నారు. గ్రామంలోని చెత్త, చెదారం తెనాలి రోడ్డులోని డంపింగ్ యార్డు సమీపంలో రహదారి వెంటే గుట్టలు గుట్టలుగా వేస్తున్నారు. దీంతో గ్రామానికి వచ్చే ప్రజలు అక్కడి వరకు ఆహ్లాదకరంగా వచ్చి అక్కడి నుండి దుర్వాసనతో ముక్కు మూసుకోవాల్సిందేనని ఆపోతున్నారు. మేజర్ పంచాయతీ భట్టిప్రోలుకు పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు, పాలకుల చిత్తశుద్ధిని ఆయా గ్రామాల నుండి వచ్చే ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ, జిల్లా అధికారులు, కలెక్టర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పారిశుద్ధ్య నిర్మూలనకు పంచాయతీలు నడుం బిగించి గ్రామాలను శుభ్రపరచాలని పదేపదే సమావేశాలు, ఫోన్లో ద్వారా మీటింగులు పెట్టి మరీ చెబుతూ ఉంటారు. పంచాయతీ అధికారులు వాటిని బేఖాతరు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. గ్రామంలోని చెత్త, చెదారాన్ని రాత్రి వేళల్లో డంపింగ్ యార్డు సమీపంలోని కొందరు గ్రామస్తులు రహదారుల వెంట పడవేసి వెళుతూ ఉంటారు. కానీ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు సైతం గ్రామం నుండి బయటకు తరలించే చెత్త, చెదారాన్ని రహదారి వెంట పడవేసి వెళ్లడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాన్ని శుభ్రపరచి గ్రామంలోకి ప్రవేశించే ప్రధాన మార్గాల్లో ఇలాంటి చెత్త, చెదారాన్ని వేయటం పట్ల అధికారులు, సిబ్బంది పనితీరును ప్రశ్నిస్తున్నారు.



రహదారిపైకి వస్తున్న డంపింగ్ యార్డు చెత్తాచెదారం

రోగాల నిర్మూలన ఎలా ?

భట్టిప్రోలులో సరైన మురుగు నీటి పారుదల వసతి లేక ఒక సీజన్ అంటూ లేకుండానే వేసవిలో సైతం దోమలు వృద్ధి చెంది ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఉంటాయి. వర్షాకాలంలో రహదారులపై చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. వ్యాధులు కూడా ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ఏడాది గ్రామంలో రెండు డెంగీ కేసులు నమోదైన ఘటనలు ఉన్నాయి. నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా ఈ రహదారుల వెంట నిలిచిపోయిన ఖాళీ కొబ్బరిబొండాలు, చెత్తతో కూడి పారిశుద్ధ్యం కనిపిస్తోంది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని రహదారుల వెంట ఉన్న చెత్త, చెదారం తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి మాంజీ నాయక్ మాట్లాడుతూ తాను భట్టిప్రోలుకు ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నానని, తాను పనిచేసే ఓలేరులో పలు రకాల సర్వేలు జరుగుతున్నందున భట్టిప్రోలుపై దృష్టి సారించలేకపోతున్నానని చెప్పారు.

గణపతి నిమజ్జనంలో ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని 24వ వార్డు దండుబాట తూర్పు కాపు బజార్‌లో ఏర్పాటు చేసిన లక్ష్మీ గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శనివారం నిమజ్జన ఊరేగింపులో ఎంఎల్ఎ కొండయ్య పాల్గొన్నారు. స్వయంగా ఆయన ట్రాక్టర్ నడిపి యువతను ఉత్సాహపర్చారు.

పర్చూరు : మండలంలోని దేవరపల్లిలో గణేష్ ఉత్సవాల సందర్భంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కళాకారుల గీతాల ఆలాపన అలరించింది. చీరాల వాడరేవులో నిమజ్జనానికి తరలించారు. తూర్పుగోదావరి జిల్లా తణుకు నుంచి తెచ్చిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేయబడిన ఎడ్ల జత ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అవి తలలు ఊపుతూ నిజంగా ఎడ్లు ఇక్కడికి వచ్చాయా అన్నట్టుగా చూపరులను ఆశ్చర్యపర్చాయి. కార్యక్రమంలో రావి గోపీచంద్, కొరిటాల శ్రీకాంత్, ముప్పాళ్ల వంశీ, కొమ్మాలపాటి కుసులు, గోరంట్ల సాంబశివరావు పాల్గొన్నారు. 41 కిలోల లడ్డును తోకల గౌతం వెంకట సాయి రూ.3.15 లక్షలకు వేలంలో దక్కించుకున్నారు.



ఊరేగింపులో ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే కొండయ్య

'మేరుగ'ను కలిసిన ఎస్సీ నాయకులు

ప్రజాశక్తి- సంతమాగులూరు

మండలంలోని వెల్లలచెరువుకు చెందిన ఎస్సీ సెల్ నాయకులు పోపూరి వెంకయ్య శనివారం అద్దంకిలోని వైసీపీ కార్యాలయంలో మాజీ మంత్రి మేరుగ నాగార్జునను కలిశారు. తనను ఎస్సీ సెల్ జిల్లా సెక్రటరీగా నియమించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో వైసీపీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈనెల 9న కలెక్టర్ కార్యాలయంలో యూరియా కొరతపై జరిగే ధర్నాకు రైతులు పాల్గొనేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కేసరి చెన్నారెడ్డి పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి వేలం కేంద్రానికి క్లస్టర్ పరిధిలోని నేతివారిపాలెం, రామచంద్రాపురం, కట్టావారిపాలెం, కామేపల్లి,పచ్చవ, నర్సింగోలు, అనకర్లపూడి, ముప్పరాజుపాలెం,పెరిదేపి మిట్టపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1076 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 883 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 193 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ. 316, కనిష్ట ధర రూ.120, సరాసరి ధర రూ. 199.59 పైసలు పలికినట్లు వేలం నిర్వహణ అధికారి సునీల్ కుమార్ తెలిపారు. వేలంలో 19 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



పిహెచ్‌డి పట్టా పొందిన కవితను అభినందిస్తున్న దృశ్యం

అధ్యాపకురాలు కవితకు పిహెచ్‌డి

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ ఇసిఇ విభాగ అధ్యాపకురాలు జె కవిత పిహెచ్‌డి డిగ్రీ పొందినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఆంధ్రా విశ్వ విద్యాలయం నుండి పిహెచ్‌డి పొందినట్లు ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు తెలిపారు.

పాల రైతులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని ఆరుంబాక పంచాయతీ ఎమినేనివారిపాలెం సంఘం డైరీ పాల కేంద్ర రైతులకు బోనస్‌లు శనివారం పంపిణీ చేశారు. 68మంది రైతులకు రూ.2.26లక్షల బోనస్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం డైరీ జోనల్ మేనేజర్ వీరేంద్ర కుమార్, సిబ్బంది ప్రవీణ్, సూపర్వైజర్ మోహన్ కృష్ణ, పాల కేంద్రం అధ్యక్షుడు భాస్కరరావు, కార్యదర్శి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు స్వాగతం పలుకుతున్న అధికారులు

శింగరాయకొండ తహశీల్దారుగా రాజేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ తహశీల్దారుగా ఎన్‌విబి. రాజేష్ శని వారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తహశీల్దారుగా పనిచేస్తున్న వి.రవి ఒంగోలు కలెక్టరేట్‌కు బదిలీ అయ్యాడు. దీంతో పొన్నలూరు తహశీల్దార్ పుల్లారావు ఇన్‌ఛార్జి తహశీల్దారుగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటీగా పనిచేస్తున్న రాజేష్ ఉద్యోగోన్నతిపై శింగరాయకొండ తహశీల్దారుగా విధుల్లో చేశారు.



ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-కొండపి

ఎరువుల దుకాణదారులు అవకతవకలు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ సిఐ రాఘవరావు తెలిపారు. కొండపిలోని ఎరువుల దుకాణాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత వెంకట దివ్య ట్రేడర్ షాపులో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల ధరలను పట్టిక, ఈ పాస్ మెషిన్‌లో స్టాక్‌కు గోడౌన్‌లోని స్టాక్‌కు వ్యత్యాసాలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం హనుమాన్ ట్రేడర్స్ షాపులోని స్టాక్‌ను ఈ పాస్ మెషిన్‌లో నమోదు చేయకపోవడాన్ని గుర్తించారు. రూ.3,12,000 లక్షల విలువైన 12 మెట్రిక్ టన్నుల ట్రిపుల్ సూపర్ ఫాస్ఫేట్ అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. హనుమాన్ ఫెర్టిలైజర్స్ దుకాణంలో నిల్వ ఉన్న ఎరువులకు సరైన ఫారాలు లేకపోవడంతో 20,20.0.13 రకం రూ.1,75,500 విలువైన రకం 6.75 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్సు ఏవో శివనాగప్రసాదు, స్థానిక వ్యవసాయ అధికారి మాల్యాద్రి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

శ్రీవిద్యానికేతన్ హైస్కూల్‌లో మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని శ్రీవిద్యానికేతన్ హైస్కూల్‌లో శనివారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఒంగోలు దంత వైద్య నిపుణులు డాక్టర్ చింత శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈమెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి - కర్లపాలెం

కర్లపాలెం పంచాయతీలోని రాళ్లచెరువు వద్ద కోత ముక్క పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ రవీంద్ర తెలిపారు. వారి వద్ద నుండి రూ.7100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

డిఎస్‌సి అభ్యర్థుల ధ్రువపత్రాల వరుస పరిశీలన

సందేహాలకు తావిస్తున్న వైనం


ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

మెగా డిఎస్‌సి 2025 ద్వారా ప్రకాశం జిల్లాకు కేటాయించిన 677 మంది ఉపాధ్యాయ అభ్యర్థుల సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ ప్రక్రియ విద్యా శాఖాధికారులకు తలనొప్పిగా మారింది. రాష్ట్ర పాఠశాల విద్యా కమిషనర్ మౌకిక ఆదేశాలతో శనివారం మరో విడత (నాలుగోసారి) సర్టిఫికెట్లను పరిశీలించారు. అభ్యర్థులకు సంబంధించిన విద్యార్హతలు, టెట్ క్వాలిఫై అయ్యారా, కులధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా, నోటిఫికేషన్ ప్రకారం తగిన అర్హతలు ఉన్నాయా లేదా అనే అంశాల అధికారులు కసరత్తు చేశారు. జిల్లాకు కేటాయించిన 629 ఎస్‌జిటి స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, జోనల్ స్థాయి 19, ఇతర పోస్టులు 19 కలిపి మొత్తం 677 పోస్టులకు సుమారు 11 వేలమంది పోటీ పడ్డారు. ఫలితాల వెల్లడి విషయంలో రాష్ట్ర విద్యా శాఖ హై డ్రామా నడిపింది. తొలుత అభ్యర్థుల సెలక్షన్ జాబితా మాత్రమే విడుదల చేస్తామని ప్రకటించింది. దీంతో పోస్టుల నియామకాల్లో కుట్ర జరుగుతుందని భావించిన అభ్యర్థులు, ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా మెరిట్ లిస్టు విడుదల చేయాలని ఆందోళన చేశారు. దీంతో మెరిట్ లిస్టును ఆన్ లైన్‌లో ఉంచారు.

సెలక్షన్ లిస్టు ప్రకటించక పోవడంపై అభ్యంతరాలు

రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలకు కేటాయించిన పోస్టులకు 1:1 దామాషా ప్రకారం సెలెక్షన్ లిస్టులు ఆన్‌లైన్‌లో ఉంచకుండా నేరుగా జిల్లా విద్యా శాఖకు, జాబితాలో ఉన్న అభ్యర్థులకు ఫోన్ సమాచారం ఇవ్వడం వెనుక ఉన్న మతలబుపై పదే పదే రీ వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టడం అనుమానాలు తలెత్తుతున్నాయి. సెలక్షన్ లిస్టును బహిరంగ పరచకుండా గోప్యత పాటించడం, గత నాలుగు, అయిదు రోజులుగా దశలు వారీగా వెరిఫికేషన్ చేపట్టడం అనుమానాలకు తావుఇస్తోంది. సెలెక్టడ్ జాబితా ప్రకారం గత నెల చివరి వారంలో చెరువుకొమ్ముపాలెం లోని శ్రీ సరస్వతీ విద్యా సంస్థల భవన సముదాయంలో 8మంది సభ్యులు చొప్పున 13 టీంలు అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించారు. మూడు సెట్ల అటెస్టెడ్ కాపీలు సేకరించి ఒక్కో అభ్యర్థికి సంబందించిన దరఖాస్తు, సర్టిఫికెట్ల నకళ్ల వేరు వేరుగా భద్ర పరచి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. స్పెషల్ కలెక్టర్, జాయింట్ డైరెక్టర్ సమక్షంలో ఈ ప్రక్రియ పూర్తిచేసి నివేదిక విద్యా శాఖ కమిషనర్‌కు పంపారు. సర్టికెట్లు పరిశీలన అనంతరం సుమారు వంద మంది పైగా అనర్హులుగా గుర్తించి సమాచారం కమిషనరేట్‌కు అందించారు. అనర్హులుగా గుర్తించిన వారి స్థానంలో తరువాత మెరిట్‌లో వున్న వారిని ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా పొరపాట్లు దొర్లకుండా మరోసారి పరిశీలన ప్రక్రియ చేపట్టారా? లేక ఇంక వేరే ఏమయినా గూడుపుఠాని జరుగుతుందా అనే అంశం వెల్లడి కావాల్సి ఉంది. విద్యా శాఖ ప్రమేయం లేకుండా రాష్ట్ర వ్యాప్త రిజెక్టడ్ జాబితా పేరున సోషల్ మీడియాలోకి ఎలా వచ్చింది? ఈ జాబితాను ఎవరు లీక్ చేశారు? సెలక్షన్ జాబితా ను విడుదల చేయక పోవడం వెనుక మతలబు ఏమిటి? పదే పదే వెరిఫికేషన్ చేపట్టడానికి కారణాలు ఏమిటి అనేవి అంతు చిక్కని ప్రశ్నలుగా మారాయి. శనివారం జంబ్లింగ్ పద్ధతిలో వెరిఫికేషన్ చేపట్టేందుకు మరోసారి 13 టీమ్‌లు భేటీ అయ్యాయి. డిఇఒ కిరణ్ కుమార్ నేత్రుత్వం లో అసిస్టెంట్ డైరెక్టర్ వరప్రసాద్ పర్యవేక్షణలో ఎంఇఒలు శివాజీ, బాలాజీ, వెంకరెడ్డి,కె. శ్రీనివాసులు, పి.రామారావు, హరేరామ్ వెరిఫికేషన్ చేపట్టారు.

కాకుమాను సుబ్బారావుకు సతీవియోగం


నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి -మద్దిపాడు

కెవిపిఎస్ మండల అధ్యక్షుడు, సిపిఎం సభ్యులు కాకుమాను సుబ్బారావుకు సతీవియోగం కలిగింది. ఆయన భార్య కోటేశ్వరమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. కోటేశ్వరమ్మ మృతదేహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్, మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, కనపర్తి సుబ్బారావు, వెంకటేశ్వరరావు, కాసిం, టిడిపి మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, నాయకులు రఘు, నవులూరి శివకృష్ణ, నరసింహారావు తదితరులు ఉన్నారు.

సంక్షోభం యథాతథం



పొగాకు సంక్షోభం కొనసాగుతోంది. పరిష్కారం చూపడంలో పాలకుల వైఫల్యం స్పష్టంగా ఉంది. సమస్య ఇప్పటికీ యథాతథంగానే ఉంది.అటు బర్లీ.. ఇటు వర్జీనియా పొగాకు మార్కెట్ ఆందోళరకంగానే ఉంది. రెండు రకాల పంటలోనూ రైతులకు గిట్టుబాటు ధరలేదు. నష్టాలపాలవుతున్నారు. పండించిన పంటకు ధరలేక పోవడమే సమస్య. పండిస్తే కొంటామని ఇండెంట్లు ఇచ్చిన వ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకునే స్థితిలో ప్రభుత్వాలు లేవు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో నిర్లక్ష్యంగానే ఉన్నాయనే విమర్శలు రైతుల నుంచి వస్తున్నాయి. బర్లీ పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంభించారు. ఇప్పటికీ కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. అవి ఓ ప్రహసనంగా మారాయి.కొన్న పొగాకుకు చెల్లింపులు జరగడంలేదు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేసినట్లు అధికారపార్టీ నేతలు చెబుతున్నారు. మరోవైపు రైతులు పూర్తిస్థాయిలో అందలేదంటున్నారు. పండించిన పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేయాలని కోరుతున్నారు. కొనుగోళ్ల ప్రక్రియ సజావుగాలేదు. ఇక వర్జీనియా పొగాకు విషయానికొస్తే వేలం కొనసాగుతోంది. ఇంకా 40 శాతం పొగాకు రైతుల వద్దే ఉంది. కొన్ని కేంద్రాల్లో వేలం అధికారికంగా పూర్తయింది. ఇక్కడా గిట్టుబాటు ధరల్లేవు. ఒకటీ రెండు కేంద్రాల్లో ఇపుడు కిలో పొగాకు ధర రూ. రూ.300 దాటింది. ఇప్పటికీ 30శాతం పైగా బేళ్లను కొనకుండా వెనక్కుపంపుతున్నారు. ఇదే రైతులను కలవరపెడుతోంది.ప్రస్తుతం రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తం కొనుగోళుల జరగాలంటే ఇంకా చాలా సమయం పట్టేలా ఉంది. పోటీలేదు. గిట్టుబాటు ధరలేదు. బ్యారన్‌కు ఎంత నష్టమనేది వేలం ముగిశాక తేలనుంది. ప్రతి రైతుకూ నష్టం తప్పదంటున్నారు. వేలంలో పొగాకు రైతులను కాపాడే చర్యలు రాష్ట్రం గానీ, కేంద్రంగానీ చేపట్టలేదు.

ఎరువులపై మళ్లీ ఆందోళన మొదలైంది. అక్కడక్కడా రైతులు యూరియా, ఇతర ఎరువుల కోసం బారులు తీరుతున్నారు.రైతులకు సరిపడా నిల్వలు లేకనే ఈ పరిస్థితి. ఈ విషయంలోనూ కేంద్రం బాధ్యత వహించక తప్పదు. రాష్ట్రాలకు ఎరువులను సరఫరా చేయాల్సిందే కేంద్రమే. ఇప్పటికే వరినాట్లు మొదలయ్యాయి. మరో రెండు వారాల్లో ముమ్మరం కానున్నాయి. ఎరువుల అవసరం పెరగనుంది.్రైతులు ఎగబడతారు. ఎరువుల కొరత, పలుచోట్ల రైతులు బారులు తీరడంతో ఇక్కడా అదే పరిస్థితి. ఎరువుల కోసం పరుగులు తీస్తున్నారు. మళ్లీ దొరకలేదేమోనన్న ఆందోళన కూడా పెరుగుతోంది.

మార్కాపురంలోని వైద్యకళాశాల నిర్మాణం అర్ధాంతంగా ఆగిపోయింది. ఇప్పటికే దానికి రూ.100 కోట్లకుపై వెచ్చించినట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో దీన్ని మంజూరు చేశారు. పనులు కూడా చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే రాష్ట్ర ప్రభుత్వం వీటిని పిపిపి పద్ధతిలో చేపట్టాలని నిర్ణయించింది. అంటే సగం నిర్మించిన ప్రభుత్వ మెడికల్‌కాలేజీ, వైద్యశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పగించబోతున్నారు. కార్పొరేట్ సంస్థలు నిర్మించి తర్వాత నిర్వహణ కూడా అవే చూసుకోనున్నాయి. అంటే దాదాపుగా ప్రైవేటీకరణ చేయడమే. అక్కడ భవిష్యత్‌లో పేదలకు ఉచితంగా వైద్యం ఏ మేరకు దొరుకుతుంది? వైద్యకళాశాల సీట్లపైనా ఎలాంటి పంథా ఉంటుందనేదీ ఆందోళనగా మారింది. మార్కాపురం జిల్లా కాబోతోన్న తరుణంలో ఇక్కడ మెడికల్ కాలేజీ పూర్తిగా ప్రభుత్వం ఆధీనంలోనే ఉండాలనే డిమాండ్ కూడా పెరుగుతోంది. రాజకీయ పార్టీలు ఇదే చెబుతున్నాయి. ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మాణం చేపట్టాలని సిపిఎం, సిపిఐ, వైసిపి, కాంగ్రెస్ తదితర పార్టీలు కోరుతున్నాయి.

భూసేకరణల పర్వం మళ్లీ మొదలైంది.గతంలో సేకరించిన భూముల్లోనే ఇప్పటికీ ఏ ఫ్యాక్టరీలేదు. ఖాళీగానే పెట్టారు.సేకరించిన భూములు వృథాగా పడిఉన్నాయి. దొనకొండ, కనిగిరి పారిశ్రామిక వాడల పేరుతో తీసుకున్న భూముల్లో ఒక్క పరిశ్రమ రాలేదు. మళ్లీ సోలార్ పరిశ్రమలు, ఇతరత్రా అవసరాల కోసం భూములను సేకరించాలని ఉన్నతాధికారుల నుంచి జిల్లా అధికారులకు ఆదేశాలు వచ్చాయి. వీడియో కాన్ఫరెన్సుల్లోనూ పదేపదే ఇదే చెబుతున్నారు. ఉమ్మడి ప్రకాశంలోని కరేడులో 8,400 ఎకరాలు సేకరిస్తున్నారు. అక్కడ రైతులు పోరాటం సాగిస్తున్నారు. ఇపుడు కృష్ణపట్నం నుంచి హైదరాబాదుకు పైపులైను రైతుల భూముల్లోనే వేస్తున్నారు. అధికారులే కొన్నిచోట్ల బలవంతంగా పనులు చేయిస్తున్నారు. అవసరం ఉందా?లేదా?అనే ఆలోచన లేకుండానే దొనకొండ సమీపంలో విమనాశ్రయం పేరుతో 2400 ఎకరాలు గుర్తించారు. ఒంగోలు సమీపంలో విమానాశ్రయం కోసం భూసేకరణ జరగాల్సిఉంది. ఇక్కడ విమనాశ్రయం నిర్మించాలని అందరూ కోరుతున్నారు.

ట్రంప్ సుంకాలు వివిధ రంగాలపై ప్రభావం చూపనున్నాయి. అమెరికాకు ఎక్కువగా రొయ్యలు, దుస్తులు ఎగుమతి అవుతాయి. ఈ రంగాలపై ఎంతోకొంత ప్రభావం ఉంటుంది. రొయ్యలపై ఎక్కువ సుంకాల దెబ్బతగిలింది. సుంకం రూపంలో ఎగుమతి దారులు ఎక్కువ చెల్లించాల్సి ఉన్నందున ఇక్కడ రొయ్యల ధరలు అనివార్యంగా తగ్గినట్లు రైతులు చెబుతున్నారు.అదే సమయంలో ఫ్రీ ట్రేడ్ వల్ల కూడా పత్తితోపాటు దిగుమతి చేసుకునే పంటల వల్ల ఇక్కడ రైతులకు నష్టం జరుగుతుందని రైతు సంఘాలు ఆందోళన చేపట్టాయి.

సిఐటియు నగర కన్వీనర్‌గా మహేష్

36 మంది తో నూతన కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

సిఐటియు ఒంగోలు నగర 13వ మహాసభ ఎన్‌బిజి భవన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 36 మంది సభ్యులతో కొత్త నగర సమన్వయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా టి. మహేష్, కో కన్వీనర్‌గా బివి. రావు ఎన్నికయ్యారు. సభ్యులుగా చీకటి శ్రీనివాసరావు, సిహెచ్. రాంబాబు, జి.రమేష్, తంబి శ్రీనివాసులు, ఎస్‌డి. హుస్సేన్, దామా శ్రీనివాసులు, యు. హరిబాబు, కె. శ్రీనివాసరావు, కె.ఎమిమో, టి. విజయమ్మ, కెవి. కష్ణమోహన్, యు. రత్నకుమారి, ఎం. భారతి, కొండయ్య, లక్ష్మీనారాయణ, అనూష, షేక్ వీరాబీ, వెంకట్రావు, ఏ. కోటేశ్వరరావు, పి. రవి ఎన్నికయ్యారు..

21 ముఖ్య తీర్మానాలు ఆమోదం

ఒంగోలు 100 పడకల సౌకర్యంతో ఇఎస్‌ఐ ఆసుపత్రిలో ఏర్పాటు, ఉచిత బస్సు సేవలతో ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు రూ.30,000 సబ్సిడీతో సంక్షేమ పథకాలు అమలు, ముఠా కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు, పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంపు, ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, పట్టణ ఆర్‌పిలు లాంటి స్కీమ్ వర్కర్లకు ఉపాధి భద్రత, కనీస వేతనాల అమలు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు, మున్సిపల్ కార్మికులకు ఒకే తరహా వేతనాలు అమలు. ఇల్లు లేని అసంఘటిత కార్మికులకు రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు మంజూరు, 50 ఏళ్లు పైబడిన అసంఘటిత కార్మికులకు రూ 5,000 పెన్షను, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనుల కేటాయింపు, ఒంగోలు పరిధిలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించడం, కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం, జీవనోపాధి భద్రత, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.


టి. మహేష్


బివి.రావు